News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్

తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :226 | ఖమ్మం | శుక్రవారం సెప్టెంబర్ 26, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## సర్కారు చేతికి మెట్రో రైలు

- కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
- సీఎం రేవంత్‌రెడ్డి, ఎల్ అండ్ టీ చైర్మన్ సుబ్రమణ్యన్ మధ్య చర్చల్లో అంగీకారం
- బ్యాంకుల నుంచి ఆ సంస్థ తీసుకున్న రూ.13 వేల కోట్ల రుణం బాధ్యత ప్రభుత్వానిదే
- మరో రూ.2 వేల కోట్లు ఈక్విటీ కింద చెల్లించేలా ఒప్పందం



హైదరాబాద్ మొదటి దశ మెట్రో రైలు ప్రాజెక్టు ప్రభుత్వం చేతిలోకి రానుంది. మెట్రో రైలును కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎల్ అండ్ టీ చైర్మన్ సుబ్రమణ్యన్ మధ్య గురువారం జరిగిన చర్చల్లో ఈ మేరకు అంగీకారం కుదిరింది. గత కొన్ని రోజులుగా పలు ప్రత్యామ్నాయాలపై చర్చలు జరగగా... గురువారం జరిగిన చర్చల్లో తుది నిర్ణయానికి వచ్చారు. మెట్రో రైలు కోసం బ్యాంకుల నుంచి ఎల్ అండ్ టీ తీసుకున్న రూ.13 వేల కోట్ల రుణం బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. మరో రూ.2 వేల కోట్లను ఎల్ అండ్ టీకి ప్రభుత్వం ఈక్విటీ కింద చెల్లించేలా ఒప్పందం కుదిరినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణలో ఇది కీలకంగా మారనుంది. ఈ నిర్ణయం అమలుకు తదుపరి కార్యాచరణ ప్రారంభిస్తున్నామని, ఇది పూర్తయితే దేశంలో ఉన్న 23 మెట్రోలలో ప్రైవేటు రంగం చేతిలో ఉన్న ఒకే ఒక మెట్రో కూడా ప్రభుత్వం చేతికొచ్చినట్లు అవుతుందని అధికారవర్గాలు పేర్కొన్నాయి.

వివరాలు 2లో..



# బతుకమ్మ కుంటకు హైడ్రా ఊపిరి

### పరిస్థితి ఇదీ... బతుకమ్మ కుంట

విస్తీర్ణం (1962-63 సర్వే): 14.06 ఎకరాలు
బఫర్ జోన్‌తో కలిపి: 16.13 ఎకరాలు
2024 నాటి పరిస్థితి: మొత్తం స్థలంపై ప్రైవేటు వ్యక్తుల కబ్జా
హైడ్రా కాపాడిన స్థలం: 5.15 ఎకరాలు
విలువ: సుమారు రూ.300 కోట్లు

- రూ.7.15 కోట్లతో ఆధునికీకరణ
- పిక్నిక్ స్పాట్‌గా రూపు మార్పు
- చుట్టూ మెట్లతో కాంక్రీట్ గోడ నిర్మాణం
- నేడు జాతికి అంకితం చేయనున్న సీఎం రేవంత్‌రెడ్డి

గతంలో అక్కడ పెద్ద చెరువు ఉండేది.. మహిళలు బతుకమ్మ ఆడి... నిమజ్జనం చేసేవారు. పిల్లలు జలకాలాడేవారు.. అలా దానికి బతుకమ్మ కుంట అని పేరు స్థిరపడింది. క్రమంగా కబ్జాదారుల కన్నుపడింది. కుంట స్థానంలో భవంతులు వెలిశాయి. మూడోవంతు మాత్రమే మిగిలింది. దానికి హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) పునరుజ్జీవం పోసింది. శుక్రవారం బాగ్ అంబర్‌పేటలో నిర్వహించే బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బతుకమ్మ కుంటను జాతికి అంకితం చేయనున్నారు.

**నేపథ్యమిదీ...**

హైదరాబాద్ నగరంలోని బాగ్ అంబర్‌పేటలోని బతుకమ్మ కుంట ఆక్రమణకు గురైంది. పెద్దమొత్తంలో భవంతులు వెలిశాయి. మిగిలిన కొద్ది స్థలం కూడా కబ్జాదారుల చేతుల్లో ఉంది. దాన్ని వాహనాల పార్కింగ్ స్థలంగా వినియోగించుకునేవారు. ముళ్ల కంపలు, చెత్తాచెదారం వేసేవారు. హైడ్రా ఏర్పాటైన తర్వాత బతుకమ్మ కుంట ఆక్రమణలపై ప్రజల నుంచి ఫిర్యాదులు అందాయి. రెవెన్యూ దస్త్రాలను ఆధారాలుగా చూపారు. రంగంలోకి దిగిన హైడ్రా... ఖాళీ స్థలాన్ని స్వాధీనం చేసుకుంది. న్యాయపరమైన అడ్డంకులను ఎదుర్కొంది.

వివరాలు 2లో..

## నేడు 15 జిల్లాలకు అతి భారీ వర్ష సూచన


### బాసరలో ఉద్ధృతంగా ప్రవహిస్తున్న గోదావరి



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారనున్న నేపథ్యంలో రాష్ట్రంలో 15 జిల్లాలకు వాతావరణశాఖ అతి భారీ వర్ష సూచన చేసింది. శుక్రవారం ఈ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 10 నుంచి 20 సెం.మీ. మధ్య వర్షపాతం నమోదయ్యే అవకాశాలున్నట్లు తెలిపింది. ఈ మేరకు నిర్మల్, నిజామాబాద్,

వివరాలు 2లో..

## రష్యాతో మరింత పటిష్ఠ బంధం




- కాల పరీక్షకు నిలిచి ముందుకే సాగుతాం
- ప్రధాని మోదీ స్పష్టీకరణ
- దేశ స్వయం సమృద్ధికి పిలుపు

వివరాలు 2లో..



## తిరుమలలో కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు

- తిరుమలలో రూ.102 కోట్లతో నిర్మించిన వేంకటాద్రి నిలయం ప్రారంభం
- ఒకేసారి 4 వేల మంది భక్తులకు ఉచిత వసతి కల్పించేలా నిర్మాణం
- టెక్నాలజీతో క్యూలైన్ల నిర్వహణకు సమీకృత కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు
- ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- గంటకు 5500 మందికి దర్శనం కల్పించాలని అధికారులకు సీఎం ఆదేశం
- ప్రసాదం తయారీలో నాణ్యత పెంచేందుకు ఏఐ ఆధారిత యంత్రాల వినియోగం

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసే లక్షలాది మంది భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) భారీ శుభవార్త అందించింది. సామాన్య భక్తుల వసతి కష్టాలను తీర్చేందుకు, దర్శన సమయాన్ని తగ్గించేందుకు వీలుగా చేపట్టిన రెండు కీలక ప్రాజెక్టులు గురువారం ప్రారంభమయ్యాయి. రూ.102 కోట్ల వ్యయంతో నిర్మించిన బృహత్తర వసతి

వివరాలు 2లో..

## కేటీఆర్ అరెస్టు ఖాయం

### పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

- ఫార్ములా ఈ కేసులో కేటీఆర్ అరెస్టు ఖాయమన్న పీసీసీ చీఫ్
- ఫోన్ ట్యాపింగ్ చేసి బీఆర్ఎస్ నేతలు గెలిచారని ఆరోపణ
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుపుపై పూర్తి ధీమా



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో కేటీఆర్ అరెస్టు కావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన ఆయన, పలు కీలక రాజకీయ అంశాలపై స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర స్థాయిలో

వివరాలు 2లో..

## హర్యానాలో ప్రాంతీయ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న కవిత

- ప్రాంతీయ పార్టీలకే తమ ప్రాంతాలపై ప్రేమ ఉంటుందన్న కవిత
- రాబోయే రోజుల్లో ఇక్కడ ఐఎన్ఎల్‌డీ అధికారంలోకి రాబోతుందన్న కవిత
- రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇవ్వాలని వేదిక పైనుంచి చౌతాలకు సూచన



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హర్యా నాలో అక్కడి ప్రాంతీయ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్నారు. హర్యానాలోని రోహ్‌తక్‌లో జరిగిన ఇండియన్ నేషనల్ లోక్ దళ్ (ఐఎన్ఎల్‌డీ) పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ఉప ప్రధాని చౌదరి దేవీలాల్ 112వ జయంతి

వివరాలు 2లో..

## ఒక్కో దరఖాస్తుకు రూ.3 లక్షలు




- రాష్ట్రంలో కొత్త మద్యం విధానం ఖరారు
- నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం
- అక్టోబరు 23న లక్కీడ్రాలో దుకాణదారుల ఎంపిక
- 2,620 దుకాణాల్లో గౌడ, ఎస్సీ, ఎస్టీలకు 786 కేటాయింపు

రాష్ట్ర ప్రభుత్వం కొత్త మద్యం విధానాన్ని ప్రకటించింది. 2025-27 లైసెన్సు కాలానికి 2,620 మద్యం దుకాణాల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేసింది. గతంలో మాదిరిగానే 2011 జానాభా ప్రాతిపదికన లైసెన్సు ఫీజుల్ని ఖరారు చేస్తూ నోటిఫికేషన్ వెల్లడించింది. ఈ ఏడాది డిసెంబరు 1 నుంచి 2027 నవంబరు 30 వరకు(రెండేళ్లపాటు) ఈ విధానం అమల్లో ఉంటుంది. కొత్త దుకాణాల లైసెన్సులకు ఆయా జిల్లాలవారీగా దరఖాస్తులను శుక్రవారం నుంచి స్వీకరించనుంది. ఒక్కో దరఖాస్తుకు రూ.3 లక్షల రుసుంను ఖరారు చేసింది. క్రితంసారి ఇది రూ.2 లక్షలుగా ఉండగా రూ.లక్ష పెంచింది. ఒక వ్యక్తి రూ.3 లక్షల చొప్పున చెల్లించి ఎన్ని దరఖాస్తులైనా

వివరాలు 2లో..

## రష్యాతో యుద్ధం ముగిశాక పదవిని వదిలేస్తా.. నా లక్ష్యం అదే

- అధ్యక్ష పదవికి పోటీ చేయడం తన లక్ష్యం కాదన్న జెలెన్‌స్కీ
- యుద్ధాన్ని ముగించడమే తన లక్ష్యమని స్పష్టీకరణ
- ఎవరు బతకాలో ఆయుధాలు నిర్ణయిస్తున్నాయని ఆందోళన



వివరాలు 2లో..

## ఈడీ విచారణకు హాజరైన నటుడు జగపతి బాబు.. నాలుగు గంటలు ప్రశ్నించిన అధికారులు



సాహితీ ఇన్ ఫ్రా కేసులో నటుడు జగపతిబాబు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎదుట హాజరయ్యారు. గురువారం (సెప్టెంబర్ 25) మధ్యాహ్నం ఈడీ ఆఫీసులో ఆయనను అధికారులు నాలుగు గంటలపాటు విచారించారు. సాహితీ ఇన్ ఫ్రా తరపున హీరో జగపతిబాబు పలు ప్రకటనల్లో నటించారు. ఈ క్రమంలో జగపతిబాబు, సాహితీ మధ్య ఆర్థిక లావాదేవీలుపై అధికారులు ప్రశ్నించారు.

వివరాలు 2లో..

# తిరుమలలో కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు

సముదాయం 'వేంకటాద్రి నిలయం' (పీఏసీ-5), క్యూలైన్ల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన అత్యాధునిక 'సమీకృత కమాండ్ కంట్రోల్ సెంటర్' (ఐసీసీ) లను భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసి లాంఛనంగా ప్రారంభించారు.

**ఒకేసారి 4 వేల మందికి ఉచిత బస**

ముందస్తు రిజర్వేషన్ లేకుండా తిరుమలకు చేరుకునే యాత్రికుల కోసం టీటీడీ ఈ నూతన వసతి సముదాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. సుమారు 4 వేల మంది భక్తులు ఎలాంటి రుసుము చెల్లించకుండా బస చేసేందుకు వీలుగా దీన్ని తీర్చిదిద్దారు. ఈ భవనంలో 16 విశాలమైన డార్మిటరీలు, 2400 లాకర్లు, 24 గంటల వేడినీటి సదుపాయం వంటి సౌకర్యాలు ఉన్నాయి. అంతేకాకుండా, ఒకేసారి 80 మంది తలనీలాలు సమర్పించేందుకు వీలుగా కల్యాణ కట్ట, 1400 మంది భోజనం చేసేందుకు రెండు భారీ డైనింగ్ హాళ్లను కూడా ఏర్పాటు చేశారు. వసతి సముదాయాన్ని ప్రారంభించిన అనంతరం ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి భవనంలోని సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బుకింగ్ కౌంటర్‌కు వెళ్లి, అక్కడి విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఓ భక్తురాలికి తొలి వసతి బుకింగ్ టోకెన్‌ను సీఎం చంద్రబాబు స్వయంగా అందించారు. ప్రాంగణంలోని వ్యర్థాల సేకరణ యంత్రాన్ని, పోటులో ప్రసాదం నాణ్యత పెంచేందుకు ఏర్పాటు చేసిన ఏఐ ఆధారిత సార్టింగ్ యంత్రాలను కూడా వారు ప్రారంభించారు.

**టెక్నాలజీతో సులభతర దర్శనం**

భక్తుల రద్దీని, క్యూలైన్లను సమర్థవంతంగా నిర్వహించేందుకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ప్రస్తుతం గంటకు 4500 మంది భక్తులకు దర్శనం కల్పిస్తున్నామని అధికారులు వివరించగా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ వంటి టెక్నాలజీల సాయంతో ఆ సంఖ్యను గంటకు 5500కు పెంచాలని సీఎం చంద్రబాబు సూచించారు. అలిపిరి వద్దే నిషేధిత వస్తువులను గుర్తించడం, రద్దీకి అనుగుణంగా హీట్ మ్యాపులు రూపొందించి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తిరుమల గిరులను 90 శాతానికి పైగా పచ్చదనంతో నింపాలని, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. కంపార్ట్‌మెంట్లలో వేచి ఉండే భక్తుల కోసం ఆధ్యాత్మిక వీడియోలు ప్రదర్శించాలని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా తిరుమల కొండపై భద్రత, పారిశుధ్యం, భక్తుల కదలికలను నిరంతరం పర్యవేక్షించనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, ఆనం రామనారాయణ రెడ్డి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు చేతికి మెట్రో రైలు

**రెండో దశకు అడ్డంకిగా మారకూడదని...**

వచ్చే మూడేళ్లలో మెట్రో రైలు రెండో దశను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుని... కేంద్రానికి డీపీఆర్ పంపింది. అయితే మొదటి దశ ఎల్ అండ్ టీ చేతిలో ఉన్నందున ఆ సంస్థతో అవగాహనకు రావాలని కేంద్రం సూచించడంతో పాటు పలు అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఒప్పందం చేసుకోవడానికి ఎల్ అండ్ టీ అంగీకరించకపోవడంతో... రెండో దశకు అడ్డంకిగా మారకూడదన్న ఉద్దేశంతో మొదటి దశను ప్రభుత్వమే తీసుకోవాలని నిర్ణయించింది. గత కొన్ని రోజులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఎల్ అండ్ టీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. అవి ఓ కొలిక్కి వచ్చిన తరువాత గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్ద ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్.ఎన్.సుబ్రమణ్యన్, సంస్థ సీఎండీ సలహాదారు డి.కె.సేన్, ఎల్ అండ్ టీ మెట్రో రైలు హైదరాబాద్ లిమిటెడ్ ఎండీ, సీఈఓ కె.వి.బి.రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పట్టణ రవాణా ప్రభుత్వ సలహాదారు ఎన్.వి.ఎస్.రెడ్డి, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, మెట్రో రైలు ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలకశాఖ కార్యదర్శి ఇలంబర్తి తదితరులు పాల్గొన్నారు. మొదటి, రెండో దశ కలిపి నిర్వహణ తదితర అంశాలపై చర్చించిన తరువాత మొదటి దశ మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి కొనుగోలు చేయడానికే ప్రభుత్వం మొగ్గు చూపింది. దీనికి ఎల్ అండ్ టీ కూడా అంగీకారం తెలిపింది.

**రెండో దశలో ఈక్విటీ భాగస్వామిగా ఉండేందుకు ఎల్ అండ్ టీ నిరాకరణ**

సమావేశం అనంతరం ప్రభుత్వం, మెట్రో రైలు గ్రూపు నుంచి ఓ ప్రకటన విడుదలైంది. దీని ప్రకారం.. హైదరాబాద్ నగరం, చుట్టుపక్కల ప్రాంతాల్లో పెరుగుతున్న ప్రజా రవాణా డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకొని రెండో దశ ఏ, బీ కింద ఎనిమిది లైన్లతో మొత్తం 163 కి.మీ. దూరం అదనపు మెట్రో నిర్మాణానికి కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. దీనిపై కేంద్ర ప్రభుత్వం పలు దఫాలుగా సమీక్షించింది. మొదటి దశ ప్రైవేటు చేతిలో ఉండగా, రెండో దశ ప్రభుత్వం చేపడుతుందని... రెండింటినీ కలిసి సమీకృత నిర్వహణకు ఒప్పందానికి (డెఫినెటివ్ అగ్రిమెంట్) రావాలని కేంద్రం సూచించింది. ఇది జరిగితేనే తదుపరి ప్రక్రియను ప్రాసెస్ చేయగలమని పేర్కొంది. దీంతోపాటు రెండో దశలో కేంద్ర ప్రభుత్వం తరఫున జాయింట్ వెంచర్‌గా పాల్గొనాలని ఎల్ అండ్ టీని కేంద్రం కోరింది. అయితే రెండో దశలో భాగస్వామిగా ఉండటానికి గానీ, మొదటి రెండు దశలు కలిపి నిర్వహించడానికి అంగీకారం తెలుపుతూ ఒప్పందంపై సంతకం చేయడానికి గానీ ఎల్ అండ్ టీ అంగీకరించలేదు. మెట్రో రైలులో తమ వాటాను రాష్ట్ర ప్రభుత్వానికి లేదా కేంద్రానికి విక్రయించడానికి ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలో 2014 నవంబరు నుంచి నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం సీనియర్ అధికారులతో కలిసి ఎల్ అండ్ టీ ఛైర్మన్ సుబ్రమణ్యన్, సంస్థకు చెందిన సీనియర్ అధికారులతో చర్చించారు. మెట్రో రైలు విస్తరణ రెండో దశలో ఈక్విటీ భాగస్వామిగా ఉండాలని సీఎం కోరగా... ఎల్ అండ్ టీ ఛైర్మన్ అంగీకరించలేదు. మొదటి, రెండో దశ సమీకృత నిర్వహణ ఒప్పందంపై సంతకం చేయాలని సీఎం కోరారు. ఇందులో ఆదాయం, నిర్వహణ వ్యయంలో ఎవరి వాటా ఎంత అన్నదానికి ప్రత్యేక మెకానిజం కూడా ఉంది. అయితే రెండు దశల మధ్య రైళ్ల నిర్వహణ, ఆదాయం, నిర్వహణ వ్యయం వాటాలపై ప్రత్యేక యంత్రాంగానికి మెకానిజం తదితర అంశాల్లో ఉన్న ఆందోళనల కారణంగా సంతకం చేయలేమని ఎల్ అండ్ టీ ఛైర్మన్ పేర్కొన్నారని ప్రకటనలో ప్రభుత్వం వివరించింది. కేంద్ర ప్రభుత్వం రెండో దశ మెట్రోను ప్రాసెస్ చేయడానికి వీలుగా ప్రత్యామ్నాయ పరిష్కారాన్ని ఎల్ అండ్ టీ ఛైర్మన్ ముందుకు తెచ్చారు. మొదటి దశలో తమకు ఉన్న వాటా మొత్తం విక్రయిస్తామని, దీనివల్ల మొదటి దశ మొత్తం ప్రభుత్వానికే చెందుతుందని పేర్కొన్నారు.

**మరో రూ.5,900 కోట్లు చెల్లించాలన్న ఎల్ అండ్ టీ**

తమ వాటా మొత్తం విక్రయిస్తామని ఎల్ అండ్ టీ ఛైర్మన్ ప్రతిపాదించిన తరువాత ఆర్థికపరమైన అంశాలు, ఆస్తుల విలువ తదితరాలపై చర్చ జరిగింది. మెట్రో రైలుకు ఉన్న రూ.13 వేల కోట్ల అప్పును ప్రభుత్వం తీసుకొని, తమ ఈక్విటీ విలువగా రూ.5,900 కోట్లు చెల్లించాలని సుబ్రమణ్యన్ కోరారు. 2022 జులై 22న జరిగిన అనుబంధ కాన్సెన్సస్ అగ్రిమెంట్ ప్రకారం రూ.మూడు వేల కోట్లు చెల్లించాల్సి ఉండగా రూ.900 కోట్లు మాత్రమే ఇచ్చారని, మరో రూ.2,100 కోట్లు చెల్లించాల్సి ఉందన్న అంశం చర్చకు వచ్చింది. విస్తృతంగా చర్చించిన తరువాత కేంద్ర ప్రభుత్వం నుంచి రెండో దశ ఆమోదం పొందడానికి వీలుగా రూ.13 వేల కోట్ల అప్పును ప్రభుత్వం తీసుకోవడంతోపాటు మెట్రో రైలులో ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్ కింద రూ.రెండు వేల కోట్లు వన్‌టైం సెటిల్‌మెంట్ కింద చెల్లించడానికి ప్రభుత్వం అంగీకరించింది. ప్రభుత్వం మొదటి దశ మెట్రో రైలును టేక్‌ఓవర్ చేయడానికి తదుపరి కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించారు.

# రష్యాతో మరింత పటిష్ఠ బంధం

- మొదటి పేజి తరువాయి

కాలపరీక్షకు నిలిచినా.. రష్యాతో బంధాన్ని మరింత బలోపేతం చేసుకునే విషయంలో ముందుకే సాగుతామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. రెండు దేశాల మధ్య సుదీర్ఘ కాలంగా రక్షణ బంధం కొనసాగుతోందని గుర్తు చేశారు. ఆత్మ నిర్భరత (స్వయం సమృద్ధి) సాధించేందుకు కృషి చేస్తున్నామని, భారత్ లాంటి దేశం ఏ ఒక్కరిపైనా ఆధారపడకూడదని అభిప్రాయపడ్డారు. ఉత్తర్ ప్రదేశ్‌లోని నొయిడాలో గురువారం యూపీ అంతర్జాతీయ ట్రేడ్ షో-2025 ప్రారంభమైంది. ఇందులో రష్యా అంతర్జాతీయ భాగస్వామిగా ఉంది. ఈ ట్రేడ్ షోలో పాల్గొన్న సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడారు. 'ఈసారి అంతర్జాతీయ ట్రేడ్ షో వాణిజ్య భాగస్వామిగా రష్యా ఉంది. అంటే దీనిద్వారా మనం కాల పరీక్షకు నిలిచినా బంధాన్ని బలోపేతం చేసుకుంటున్నాం' అని ఆయన పేర్కొన్నారు. రష్యా నుంచి చమురు, ఆయుధాలను కొంటున్న భారత్‌పై మరిన్ని ఆంక్షలకు సిద్ధమవుతున్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో ప్రధాని చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తద్వారా ఆ దేశం హెచ్చరికలను భారత్ పట్టించుకోదనే సందేశాన్ని ఆయన ఇచ్చినట్లయింది.

'భారత సైన్యం స్వదేశీ ఆయుధ సంపత్తిని కోరుకుంటోంది. విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని చూస్తోంది. భారత్ స్వయం సమృద్ధిని సాధించాలి. ఇక్కడ వినియోగించే ప్రతి వస్తువూ ఇక్కడే తయారుకావాలి. త్వరలో ఏకే-203 తుపాకులను రష్యా సహకారంతో భారత్‌లోనే తయారు చేయబోతున్నాం. ఉత్తర్ ప్రదేశ్‌లో డిఫెన్స్ కారిడార్ ఏర్పాటవుతోంది. పలు ఆయుధాలను దేశీయంగా తయారు చేస్తాం. బ్రహ్మోస్ క్షిపణుల తయారీ ఇప్పటికే ప్రారంభమైంది' అని ప్రధాని వెల్లడించారు. జీఎస్టీ సంస్కరణలు కొనసాగుతాయని, ప్రజలపై పన్నుల భారం మరింత తగ్గుతుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.

**టూత్ పేస్ట్ నుంచి ట్రాక్టర్ దాకా..**

'2014కు కంటే ముందు రూ.1,000 చొక్కాపై 170 పన్ను పడేది. 2017లో జీఎస్టీ ప్రవేశపెట్టాక పన్ను రూ.50కి తగ్గింది. తాజాగా జీఎస్టీ సంస్కరణల తర్వాత పన్ను రూ.35కు తగ్గిపోయింది' అని ప్రధాని వివరించారు. 2014కు ముందు నిత్యావసరాలైన టూత్‌పేస్ట్, షాంపూ, తలకు రాసే నూనె, షేవింగ్ క్రీమ్‌లపై రూ.100 ఖర్చు చేస్తే రూ.31 పన్నుగా చెల్లించాల్సి వచ్చేది. 2017లో జీఎస్టీ వచ్చాక ఆ పన్ను రూ.18కి తగ్గింది. తాజా జీఎస్టీ సంస్కరణలతో ఆ పన్ను రూ.5కు తగ్గిపోయింది. 2014 కంటే ముందు రూ.లక్ష ఇంటి ఖర్చులపై రూ.20,000 నుంచి రూ.25,000 వరకూ పన్నులు చెల్లించాల్సి వచ్చేది. ప్రస్తుతం అ పన్నులు రూ.5,000 నుంచి రూ.6000కు తగ్గిపోయాయి. గతంలో ట్రాక్టరుపై రూ.70,000 పన్ను ఉండేది. ఇప్పుడది రూ.30,000కు తగ్గింది. పేదల ఉపాధి కల్పించే త్రిచక్ర వాహనాలపైనా పన్ను రూ.55,000 నుంచి రూ.35,000కు తగ్గిపోయింది. స్కూటర్లపై రూ.8,000, మోటారు సైకిళ్లపై రూ.9,000 పన్నులు తగ్గాయి' అని మోదీ వివరించారు.

**విద్యుదుత్పత్తితో దేశ ప్రగతికి ఊతం**

బాన్స్‌వాడా: ఏ దేశమైనా వేగంగా అభివృద్ధి చెందాలంటే గణనీయంగా విద్యుత్తును ఉత్పత్తి చేయాల్సి ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్తు ప్రాధాన్యాన్ని విస్మరించిందని ఆరోపించారు. రాజస్థాన్‌లోని బాన్స్‌వాడాలో పునరుత్పాదక ఇంధనం, మౌలిక సదుపాయాల రంగాల్లో రూ.1.22 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. 'కాంగ్రెస్ హయాంలో అంతటా దోపిడీ జరిగేది. పన్నులు, ద్రవ్యోల్బణం రెండూ ఆకాశాన్ని తాకేవి. అవినీతి కారణంగా కేంద్ర పథకాలు సరిగ్గా అమలు కాని పరిస్థితి ఉండేది. మా ప్రభుత్వం వీటిని కట్టడి చేసింది' పేర్కొన్నారు.

# ఈడీ విచారణకు హాజరైన నటుడు జగపతి బాబు.. నాలుగు గంటలు ప్రశ్నించిన అధికారులు

- మొదటి పేజి తరువాయి

సాహితీ లక్ష్మీనారాయణ కంపెనీ అకౌంట్ నుంచి జగపతిబాబు కు నగదు బదిలీ అయినట్లు గుర్తించారు అధికారులు. పెద్ద మొత్తంలో డబ్బులు బదిలీ అయినందున జగపతిబాబును పిలిచి విచారించింది ఈడీ. సాహితీ నుంచి వచ్చిన డబ్బులకు సంబంధించి సమాచారాన్ని జగపతిబాబు నుంచి తెలుసుకున్నారు.

**సాహితీ ఇన్ ఫ్రా కేసు:**

ప్రీ లాంచింగ్ పేరుతో అపార్ట్‌మెంట్లు, విల్లాల నిర్మాణం పేరిట 655 మంది కొనుగోలుదారుల నుంచి రూ.248.27కోట్ల మేర వసూలు చేసి, నిర్మాణాలు చేపట్టకుండా మోసానికి పాల్పడింది. దీంతో మనీలాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు చేసింది. ఎస్ఐవీఐపీఎల్ మాజీ డైరెక్టర్ పూర్ణచంద్రరావు 2018 ఆగస్టు నుంచి 2020 మధ్య కాలంలో రూ.126కోట్లు కొనుగోలు దారుల నుంచి వసూలు చేసినట్టు ఈడీ అధికారులు దర్యాప్తులో గుర్తించారు. రూ.వందల కోట్ల విలువైన స్థిరాస్తులను తన పేరిట,తన కుటుంబ సభ్యుల పేరిట పూర్ణచంద్రరావు కొనుగోలు చేసినట్టు ఆధారాలు సేకరించారు. పోలీసులు సీజ్ చేసిన ప్రాపర్టీస్ తో పాటు ఈడీ తన దర్యాప్తులో గుర్తించిన ఆస్తులను జప్తు చేసినట్లు ఈడీ అధికారులు వెల్లడించారు.సాహితీ కేసులో మరింత లోతైన విచారణలో భారీ ఎత్తున ఫ్రాడ్ జరిగినట్లు ఈడీ అధికారులు ఉర్తించారు. ఫ్రీలాంచ్ విల్లా, ఫ్లాట్ల పేరుతో సాహితీ ఇన్ ఫ్రా దాదాపు 700 మంది కస్టమర్ల నుంచి 800 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు గుర్తించారు ఈడీ అధికారులు. సాహితీ పేరుతో వసూలు చేసిన డబ్బులు మొత్తం రూ.120 కోట్లను డైరెక్టర్ పూర్ణచందర్ మళ్లించినట్లు తెలుస్తోంది.

సాహితీ లక్ష్మీనారాయణ తో కలిసి 216 కోట్ల రూపాయలను షెల్ కంపెనీలకు మళ్లించినట్లు అధికారులు గుర్తించారు. 50 కోట్ల రూపాయలను హవాల రూపంలో

మళ్లించారని ఛార్జిషీట్ లో పేర్కొన్నారు. సాహితీ ఇన్ ఫ్రా సంస్థ రూ.126 కోట్లతో 21 ప్రాపర్టీలను కొనుగోలు చేసింది. ఈ కేసులో ఇప్పటికే 161 కోట్ల రూపాయల ఆస్తులను అటాచ్ చేసింది ఈడీ. లేటెస్ట్ గా డైరెక్టర్ ను అరెస్టు చేయడంతో మరిన్ని ఆధారాలు సేకరించనుంది ఈడీ.

## రష్యాతో యుద్ధం ముగిశాక పదవిని వదిలేస్తా.. నా లక్ష్యం అదే

రష్యాతో యుద్ధం ముగిసిన అనంతరం తాను పదవిని వదులుకుంటానని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించారు. రష్యాతో యుద్ధాన్ని ముగించడమే తన ప్రధాన లక్ష్యమని, అధ్యక్ష పదవికి పోటీ చేయడం కాదని ఆయన స్పష్టం చేశారు.

వీలైతే ఎన్నికలు నిర్వహించాలని తన దేశ పార్లమెంటును కోరుతానని కూడా తెలిపారు. రష్యాతో జరుగుతున్న యుద్ధం కారణంగా ఉక్రెయిన్‌లో ఎన్నికలు నిరవధికంగా వాయిదా పడ్డాయి.

**ఎవరు బతకాలో ఆయుధాలు నిర్ణయిస్తున్నాయి**

ఎవరు బతకాలో ఆయుధాలే నిర్ణయిస్తున్నాయని జెలెన్‌స్కీ ఆవేదన వ్యక్తం చేశారు. న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రపంచంలో మానవ చరిత్రలోనే అత్యంత విధ్వంసకరమైన ఆయుధ పోటీ నెలకొందని అన్నారు. రష్యాకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టాలని అంతర్జాతీయ సమాజాన్ని ఆయన కోరారు. ఐక్యరాజ్యసమితితో సహా ఇతర బలహీన అంతర్జాతీయ సంస్థలు ఉక్రెయిన్, గాజా, సూడాన్‌లలో జరుగుతున్న యుద్ధాలను నిలువరించలేకపోయాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. రష్యా తమపై యుద్ధాన్ని కొనసాగిస్తూనే ఉందని ఆయన అన్నారు. పుతిన్ ఇప్పుడు యుద్ధాన్ని ఆపకపోతే అది మరింత విస్తరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రష్యా డ్రోన్లు యూరప్ అంతటా ఎగురుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

# కేటీఆర్ అరెస్టు ఖాయం

విమర్శలు గుప్పించారు. "కేసీఆర్, కేటీఆర్ ఇద్దరూ ఫోన్ ట్యాపింగ్ చేసి గత ఎన్నికల్లో గెలిచారు" అని ఆయన ఆరోపించారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధినే లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ అంతర్గత విషయాలపైనా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారం ప్రస్తుతం ఏఐసీసీ పరిధిలో ఉందని, ఈ విషయంపై అధిష్ఠానమే సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. డీసీసీల ఏర్పాటుపై చర్చించేందుకు గురువారం మధ్యాహ్నం రాహుల్ గాంధీతో సమావేశం జరగనుందని వెల్లడించారు. ఈ భేటీకి ఏఐసీసీ కొత్తగా నియమించిన 22 మంది పరిశీలకులు కూడా హాజరవుతారని చెప్పారు. ఈ పరిశీలకుల బృందం అక్టోబర్ 4న తెలంగాణలో పర్యటించి క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేస్తుందని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

# బతుకమ్మ కుంటకు హైడ్రా ఊపిరి

- మొదటి పేజి తరువాయి

అక్కడ ఎక్స్‌కవేటర్లతో తవ్వగా మీటరు లోతులోనే నీరు ఉబికివచ్చింది. దాదాపు రూ.7.15 కోట్లు వెచ్చించి ఆధునికీకరణ పనులు చేపట్టింది. పిక్నిక్ స్పాట్‌గా తీర్చిదిద్దింది. చిన్న పిల్లలు ఆడేందుకు ఆటస్థలం, వృద్ధులు సేద తీరేందుకు బెంచీలు తదితరాలు ఏర్పాటు చేసింది. చుట్టూ మెట్లతో కాంక్రీట్ గోడ కట్టింది. ప్రస్తుత వర్షాలకు కుంటలో నిండుగా నీరు చేరి జలకళ సంతరించుకుంది. రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాలను అక్కడే నిర్వహించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం కుంటను సీఎం జాతికి అంకితం చేయనున్నారు. తొలుత బతుకమ్మ కుంట కోసం యెడ్ల సుధాకర్‌రెడ్డి పోరాటం చేశారు. హైడ్రా చొరవతో జీహెచ్‌ఎంసీ, నీటిపారుదల, రెవెన్యూ శాఖల సమన్వయంతో కుంటకు పునరుజ్జీవం పోశారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కృషిని స్థానికులు అభినందిస్తున్నారు.

# నేడు 15 జిల్లాలకు అతి భారీ వర్ష సూచన

- మొదటి పేజి తరువాయి

జగిత్యాల, సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తిలకు 'ఆరెంజ్' హెచ్చరికలను జారీ చేసింది. మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు బాసర వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చుతోంది. నది నుంచి ఆలయానికి వెళ్లే మార్గం పూర్తిగా నీటితో నిండిపోయింది. దీంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**అప్రమత్తంగా ఉండాలి: సీఎం**

వచ్చే రెండు రోజులు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణశాఖ నివేదికపై అన్ని శాఖలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అప్రమత్తం చేశారు. "అన్ని జిల్లాల కలెక్టర్లు పరిస్థితిని సమీక్షించాలి. అన్ని చెరువు కట్టలను పరిశీలించాలి. వరద నీరు నిలిచే రోడ్లను గుర్తించి.. ముందస్తుగా వాహనాలను నిలిపివేయాలి. విద్యుత్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అంతరాయం లేకుండా కరెంట్ సరఫరా చేపట్టాలి" అని సీఎం ఆదేశించారు.

# ఒక్కో దరఖాస్తుకు రూ.3 లక్షలు

- మొదటి పేజి తరువాయి

చేయొచ్చు. ఈ రుసుం పూర్తిగా నాన్ రిఫండబుల్(తిరిగివ్వరు). దరఖాస్తులను నేరుగా జిల్లా ఎక్సైజ్ కార్యాలయం లేదా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం లేదా అబ్కారీభవన్‌లో అందజేయాలి. రిజిస్టర్ పోస్టు, మెయిల్ ద్వారా పంపే వాటిని పరిగణనలోకి తీసుకోబోమని అబ్కారీశాఖ స్పష్టం చేసింది.

3 సామాజికవర్గాలకు 30% రిజర్వేషన్

గతంలో మాదిరిగానే ఎస్సీ, ఎస్టీ, గౌడ సామాజికవర్గాల వ్యాపారులకు టెండర్లలో రిజర్వేషన్లు కల్పించారు. జిల్లా యూనిట్‌గా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను కేటాయించనున్నారు. ఈ మేరకు గురువారం కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లాలవారీగా గౌడ, ఎస్సీ, ఎస్టీలకు కేటాయించాల్సిన దుకాణాలను డ్రా ద్వారా నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాల్లో రిజర్వేషన్ కేటగిరీలోకి 786(30%) కేటాయించారు. ఇందులో గౌడ సామాజికవర్గానికి 393(15%), ఎస్సీలకు 262(10%), ఎస్టీలకు 131(5%) కేటాయించారు. కుల ధ్రువీకరణపత్రం లేకున్నా అండర్‌టేకింగ్ ఇస్తూ దరఖాస్తు సమర్పించొచ్చు. ఒకవేళ లక్కీడ్రాలో దుకాణం దక్కించుకుంటే నవంబరు 15లోగా కుల ధ్రువీకరణపత్రం సమర్పించాలి. లేదంటే లైసెన్సు రద్దు చేస్తారు. తొలివిడతగా చెల్లించిన ఇన్‌స్టాల్‌మెంట్ సొమ్ము కూడా జప్తవుతుంది.

**ఆరు విడతల్లో చెల్లింపు**

మద్యం దుకాణదారులు ఏటా ఆరు విడతల్లో లైసెన్సు రుసుంను సమంగా చెల్లించాల్సి ఉంటుంది.

వార్షిక లైసెన్సు రుసుంలో 25% మొత్తానికి 25 నెలలపాటు బ్యాంకు పూచీకత్తు ఇవ్వాలి.

దుకాణం టర్నోవర్ వార్షిక లైసెన్సు రుసుంకు 10 రెట్లు దాటిన అనంతరం విక్రయాలపై 10% షాప్ టర్నోవర్ ట్యాక్స్‌ను వసూలు చేస్తారు.

వ్యాపారులకు ఆర్డినరీ మద్యం విక్రయాలపై 27%, మీడియం, ప్రీమియం మద్యంపై 20%, బీర్లపై 20% మార్జిన్‌ను నిర్ణయించారు.

జీహెచ్‌ఎంసీకి అవతల 5 కి.మీ. పరిధిలోని దుకాణాలకూ జీహెచ్‌ఎంసీ లోపలి దుకాణాల లైసెన్సు రుసుమే వర్తిస్తుంది. ఇదే నియమం రాష్ట్రంలోని మిగతా కార్పొరేషన్లకూ ఉంటుంది. అలాగే మున్సిపాలిటీ లేదా సెమీ అర్బన్ ఏరియాలకు అవతల 2 కి.మీ. పరిధిలోని వాటికి మున్సిపాలిటీల్లోని దుకాణాల మాదిరే రుసుం ఉంటుంది.

స్పెషల్ రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ గతంలో మాదిరిగానే ఏటా రూ.5 లక్షలుగా నిర్ణయించారు.

ఎప్పటిలానే దుకాణాలను ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు తెరిచేందుకు అనుమతించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో మాత్రం ఒక గంట అదనంగా అంటే రాత్రి 11 గంటల వరకు అమ్మకాలు సాగించే వెసులుబాటు కల్పించింది.

# అకాల వర్షాలతో దెబ్బ తిన్న పత్తి



**సెప్టెంబర్ 25 (సీ కే న్యూస్) చేగుంట/** ఈ సంవత్సరం అకాల వర్షలతో భారీగా నష్టపోతున్న రైతన్న వివరాలు ప్రకారం చేగుంట మండలం రాంపూర్ గ్రామంలో రైతులు పత్తిపంట వేయడంతో ఈసారి పత్తి కాయలు బాగా పట్టడంతో వర్షాలు 10 నుంచి 15 రోజులకు ఒకసారి వర్షాలు రావడంతో పత్తి కాయలు భారీగా రాలిపోవడంతో రైతులు దెబ్బతిన్న పత్తిపంటను చూసి కన్నీరు మున్నీరు అవుతున్నారు, రాంపూర్ గ్రామానికి చెందిన, బిస్కీ సాయికుమార్ పత్తిపంట 1 /5 ఎకరం పొలం పత్తి పంట వేయగా వర్షాలు భారీగా కురవడంతో పంట దెబ్బతినడంతో రైతు ఆవేదన చెందుతున్నాడు పత్తిపంట వేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు,

# చేగుంట మండల రైతు సోదరులకు విజ్ఞప్తి

**సెప్టెంబర్ (సీ కే న్యూస్) చేగుంట :**తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ రాయితీ పై వ్యవసాయ పరికరాలను అందించడానికి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం అయినది

**యంత్రపరికరాల వివరాలు:**

పవర్ స్ప్రేయర్ ,బ్యాటరీ స్ప్రేయర్,రోటవేటర్,సీడ్ కమ్ ఫెర్టిలైజర్ డ్రిల్,డిస్క్ హ్యారో కల్టివేటర్,ఎంబి ప్లవ్ ,కేజ్ వీల్,పవర్ వీడర్,పవర్ టిల్లర్ ,బ్రష్ కట్టర్, ఎంపిక విధానం ధరఖాస్తు దారులు ధరఖాస్తు చేసుకున్న అనంతరం మండల స్థాయిలో నియమించిన కమిటీ సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది

ఇట్టి కమిటీ కి కన్వీనర్ గా మండల వ్యవసాయాధికారి ఉంటారు మరియు మెంబర్లుగా తహసీల్దారు మరియు ఎంపిడిఓ లు వ్యవహరిస్తారు

**దరఖాస్తుకు ఆఖరు తేదీ: 29-09-2025**

దరఖాస్తుకు కావలసిన ప్రతులు:

ధరఖాస్తు ఫారం,పట్టాదారు పాసుపుస్తకం ,ఆధార్ కార్డు,ట్రాక్టర్ కు సంబంధించిన పరికరాలకు ఆర్ సి జిరాక్స్,ఒక పాస్పోర్ట్ సైజు ఫోటో,బ్యాంక్ పాసు పుస్తకం,ఈ ఆర్థిక సంవత్సరం ఈ నెల చివర్లో ముగిస్తున్నందున ఈ నెల 29 వ తారీఖు వరకు ధరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే లబ్ధి పొందగలరు కావున త్వరితగతిన ధరఖాస్తు చేసుకోగలరు


ఇట్లు
మండల వ్యవసాయ అధికారి
చేగుంట మండలం

# కూరెళ్ళలో మూడు పోలింగ్ బూతులు ఏర్పాటు చేయాలి



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** :.. ఆత్మకూరు మండలం కూరెళ్ళగ్రామ పంచాయతీ ఓటర్లు దాదాపుగా 1700 ఉండగా అందులో ఓటు వేయడానికి ఓటర్లకు వీలుగా రెండు బూతులను ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేశారు అట్టి బూతులు 303.304 బూతులుగా కేటాయించారు కానీ 303లో 695 ఓటర్లు ఉండగా 304 బూతులు 937 మంది ఓటర్లు ఓటు వేయడానికి వీలు కల్పించారు అందుకు 303లో ఓటర్లు జనాభా తక్కువగా ఉండడం వల్ల ఓట్లు తొందరగా వేస్తున్నారు అలాగే 304బూతులు ఓటర్లు ఎక్కువ ఉండడం వలన ఓట్లు వేయడానికి లేటవుతుంది అలాగే 304 బూతులో వృద్ధులు వికలాంగులు చిన్నపిల్లలు తల్లులు ఉండడం వల్ల వీళ్ళు ఇబ్బందికి గురవుతున్నారు కావున ప్రభుత్వం ఓటర్ల సౌకర్యార్థం కూరెళ్ళలో మూడు బూతులు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సత్యనారాయణ కార్యదర్శి గణగని శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులుకురెళ్ళ రమేష్ సుదగాని లక్ష్మయ్య భాష బోయిన లింగయ్య నార్కట పెల్లి సహదేవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

# నేడే వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ.




**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 25.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథులు విగ్రహ దాత విగ్రహ ఆవిష్కర్త గౌరవ శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి బోనగిరి శాసనసభ్యులు హాజరై ఉదయం 11 గంటలకు విగ్రహావిష్కరణ చేస్తారని.పత్రికా ప్రకటన ద్వారా వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ కమిటీ అధ్యక్షులు మైసొల్ల లక్ష్మీనరసు కమిటీ సభ్యులు తెలిపినారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి రజక సంఘం రజక సభ్యులు వీరనారి చాకలి ఐలమ్మ అభిమానులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు ఎన్ఎస్ఈఐ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు.

# స్వచ్ఛత అనేది ఒక్కరోజు కార్యక్రమం కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత.






**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి , (సాయి కౌశిక్),సెప్టెంబర్ 25,** స్వచ్ఛత అనేది ఒక్కరోజు నిర్వహించే కార్యక్రమం కాదని, ప్రతి పౌరుడు నిరంతరం ఆచరించాల్సిన బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. పరిశుభ్రతా కార్యక్రమాలు సమాజంలో నిత్యకృత్యంగా కొనసాగితేనే ఆరోగ్యవంతమైన, శుభ్రమైన, పచ్చదనంతో కూడిన వాతావరణం ఏర్పడుతుందని ఆయన పౌరులకు పిలుపునిచ్చారు.

భారత ప్రధాని పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో ప్రత్యేక శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. విశ్వ విద్యాలయం ఆవరణలో గడ్డిని, పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రతను కాపాడే దిశగా అందరూ కలసికట్టుగా శ్రమదానం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఇంటి నుండి సమాజం వరకు ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రతి ఇంటి వద్దే చెత్తను వేరు వేరు డబ్బాలలో వేసి సక్రమంగా పారవేయాలి. ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పడేయరాదు అని అన్నారు. మురుగు కాలువల్లో చెత్త పడితే నీటి ప్రవాహం ఆగిపోతుంది, దాంతో దోమల పెరుగుదల, పలు రకాల వ్యాధుల వ్యాప్తి జరుగుతుంది కాబట్టి ఈ విషయంపై ప్రతి పౌరుడూ జాగ్రత్తగా ఉండాలి అని కలెక్టర్ సూచించారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతేనని, సమాజం పరిశుభ్రంగా ఉండేలా అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన వాతావరణంలోనే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులతో పాటు విద్యార్థులు, యువత ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటే భవిష్యత్ తరాలకు పచ్చదనం, పరిశుభ్రత తో కూడిన సమాజాన్ని అందించగలమని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు స్వచ్ఛతకు కట్టుబడి ప్రతిజ్ఞ చేసి, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కట్టుబడి ముందడుగు వేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సుజాత, ఏడి మైన్స్ దినేష్, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ ఏడి రమేష్, మెప్మా పీడీ రాజేష్ మరియు జిల్లా ఉద్యోగులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ దాస్ కాలనీ లో గల శ్రీ దేవి శరన్నవ రాత్రుల ఆధ్వర్యంలో భరతనాట్య నృత్య ప్రదర్శన.





- భరత నాట్య నృత్య ప్రదర్శనతో అలరించిన చిన్నారులు.
- ఈ నెల 26 న ఆలయ ప్రాంగణం లో ముగ్గుల పోటీలు

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం, ప్రతినిధి,( సాయి కౌశిక్), సెప్టెంబర్ 25,**భద్రాచలం భగవాన్ దాస్ కాలనీ లో గల శ్రీ దేవి శరన్నవ రాత్రుల భాగంగా బుధవారం అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో చిన్నారుల చే నిర్వహించిన భరత నాట్య నృత్య ప్రదర్శన అలరించింది. నటరాజ క్లాసికల్ డాన్స్ ఇన్స్టిట్యూషన్ నాట్యచారిణి లక్ష్మి లిఖిత ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య ప్రదర్శనలో చిన్నారులు పాల్గొని నృత్యాలతో భక్తులని అలరించారు. 04 ఏళ్ళ వయసు నుండి 08 ఏళ్ళ వయసు కలిగిన చిన్నారుల నృత్యా లకు భక్తులు ముగ్ధులయ్యారు. నృత్యా చేసిన చినర్ల పేర్లు హాసిని, కృతిక, కార్తీక, దీక్ష, తను శ్రీ, వేక్షిత, తనుజ, దీక్షిత, ప్రహాసిని, ఆముక్త మాల్యద నృత్య ప్రదర్శనతో అలరించారు. చిన్నారులను సాల్వత తో భక్తులు మరియు కమిటీ సభ్యులు సత్కరించారు. చిరు బహుమతి అందించారు.

**ఈ నెల 26 న ఆలయ ప్రాంగణం లో ముగ్గుల పోటీలు**

భగవాన్ దాస్ కాలనీ లో గల శ్రీ దేవి శరన్నవ రాత్రుల సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ యొక్క ముగ్గులు పోటీ శుక్రవారం ఉదయం 10:30 కు మొదలవుతుందని తెలిపారు. భద్రాచలం భగవాన్ దాస్ కాలనీ మాజీ ఎమ్మెల్యే కుంజ సత్యవతి స్వగృహం సమీపంలో కలదు. ఈ ముగ్గుల పోటీలలో పాల్గొని గెలిచిన వారికీ బహుమతులు ఉంటాయని కమిటీ సభ్యులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కుంజా ధర్మా, భూక్యా రంగా, ముగడ హరినాథ్, ఎస్కే సిరాజ్, ప్రియ, నాగేశ్వర రావు, సుదర్శన్, రామాచారి, సున్నం భూలక్ష్మి, తెల్లం సునీత, స్వరూప, సుశీల, లీలావతి, ప్రియాంక, రమణమ్మ, క్రిష్ణ ప్రియ,ఉష, వాణి, కైక, కుమారి, రమణ, కమల, యశోద, మీనా, గణేష్, మహేష్, సంతోష్,హరికృష్ణ, గోపాల కృష్ణ, సాయి కౌశిక్ , అనిత, లత, రమ్య, జయ, మని, భక్తులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.





# జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకు కృషి చేద్దాం.

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చల. రంగారెడ్డి,**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 25,**జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకు కృషి చేద్దామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చల. రంగారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం భద్రాచలం లోని పార్టీ కార్యాలయంలో దీనికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరణ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధ కు సమాజ్ అనే సంస్థను ఏర్పాటు చేసి అంటరానితనం పోవాలని దేశంలో కుల నిర్మూలన జరగాలని పోరాడాడు అని అన్నారు. మన దేశం ఎంతో అభివృద్ధి అయినది అని అనుకున్నా నేటికీ కుల భావనలు కొనసాగుతున్నాయి అన్నారు. కుల అణచివేతతో పాటు దోపిడీ, పీడనను వివక్షను నేటి పాలకులు ముఖ్యంగా బీజేపీ నాయకత్వంలో మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. కులాలను, మతాలను ప్రోత్సహించి అధికారాన్ని కాపాడుకుంటున్నారని, నిజమైన ప్రజా సమస్యలను పరిష్కరించలేకపోతున్నారని విమర్శించారు. కనుక ప్రజలు జ్యోతిరావు పూలేని స్ఫూర్తిగా తీసుకొని కుల నిర్మూలనకు మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపందా) జిల్లా నాయకులు ఆర్. మధుసూదన్ రెడ్డి, డివిజన్ నాయకులు దాసరి సాయన్న మునిగల. శివప్రశాంత్, భాస్కర్, మహేశ్వరి, కుమారి, కృష్ణవేణి, రమాదేవి, షకీరా తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 25,**"అంత్యోదయ, ఏకాత్మ మానవవాద సిద్ధాంతాలకు రూపకర్తగా, బీజేపీకి పటిష్ట పునాదులు వేసిన మహానుభావుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా భద్రాచలంలో ఘన నివాళులు అర్పించారు." ఈ సందర్భంగా భద్రాచలం బస్టాండ్ సెంటర్లో ఉపాధ్యాయ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి అంజలి ఘటించగా, అనంతరం శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంజ ధర్మా మాట్లాడుతూ %-

%"పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ 25 సెప్టెంబర్ 1916 న జన్మించి, చిన్న వయసులోనే అనేక కష్టాలు ఎదుర్కొన్నా విద్యలో ప్రతిభ కనబర్చారు. 1942లో ఆరెస్సెస్‌లో చేరి, 1951లో డాక్టర్ శ్యామప్రసాద్ ముకర్జీతో కలిసి భారతీయ జనసంఘానికి పునాదులు వేశారు. 1967లో పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి, 1968లో తన ప్రాణాలు అర్పించే వరకు దేశసేవలో నిలిచారు.

'ఏకాత్మ మానవవాదం', 'అంత్యోదయ' ఆయన చూపిన శాశ్వత సిద్ధాంతాలు. అట్టడుగు వర్గాల అభ్యున్నతే ఆయన లక్ష్యం. నేటి బీజేపీ ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి పథకాలకూ ఇవే ప్రేరణ. యువతకు ఉపాధ్యాయ్ గారి జీవితం స్ఫూర్తి, బీజేపీకి ఆయన సిద్ధాంతాలు శాశ్వత దారిదీపం. మనమందరం ఆయన త్యాగం, ఆలోచనలను మార్గదర్శకంగా తీసుకొని, సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి చేరేలా కృషి చేయాలి" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మా, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, పి. ఉపేందర్, పార్టీ సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, దేవరపల్లి వెంకటేశ్వర్లు, అల్లాడ సుబ్బారావు, బిజేవైయం జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్ నాయకుడు, పాణిపూరి శ్రీనివాస్, టైలర్ శ్రీనివాస్, వాటర్ ఫిల్టర్ రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# గృహప్రవేశానికి ఆహ్వాన పత్రిక అందజేత, మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్





**నెంబర్ 25 (సీ కే న్యూస్) చేగుంట /** చేగుంట మండల కేంద్రంలో గురువారం నాడు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డినీ కలసి అక్టోబర్ 04వ తేదీన జరిగే నూతన గృహప్రవేశానికి రావాలని ఆహ్వాన పత్రికను అందజేసి వారిని శాలువతో సన్మానించిన చేగుంట మండల తాజా మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, రణం శ్రీను, రాజీరెడ్డి,
డిష్ రాజు, అశోక్, అలీ, రవి, శ్రీకాంత్, అంజి, శివ, పాల్గొన్నారు

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత.....





- 212 బెటాలియన్ కమాండెంట్ దీపక్ కుమార్.
- సి ఆర్ పి ఎఫ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ......!

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి,( సాయి కౌశిక్),సెప్టెంబర్ 25,**ప్రభుత్వ కార్యాలయాలలో పరిశుభ్రతను సంస్థాగతీకరించడానికి మరియు పెండెన్సీని తగ్గించడానికి 212 బెటాలియన్, సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో గురువారం "స్వచ్ఛతా హీ సేవ"- 2025 మరియు ప్రత్యేక ప్రచారం 5.0 ను నిర్వహిస్తున్నామని కంమాండెంట్ దీపక్ కుమార్ అన్నారు. సిఆర్పిఎఫ్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు, ప్రభుత్వ కార్యాలయాలలో పరిశుభ్రతను సంస్థాగతీకరించడానికి మరియు పెండెన్సీని తగ్గించడానికి "స్వచ్ఛతా హీ సేవ"- 2025 మరియు ప్రత్యేక ప్రచారం 5.0 నిర్వహిస్తున్నామని అన్నారు అందులో భాగంగా 17/09/2025 నుండి 02/10/2025 వరకు జరగనున్నాయని తెలిపారు. అట్టి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు సజావుగా అమలు చేయడానికి, కార్యక్రమం/ప్రచారం 15/09/2025 నుండి 30/09/2025 వరకు మరియు అమలు దశ 02/02/2025 నుండి 31/10/2025 వరకు నిర్వహించబడుతోంది అని స్పష్టం చేశారు. మొత్తం ప్రచారానికి రెండవ కమాండ్ ఆఫీసర్ దినేష్ కుమార్ మరియు రాకేష్ లాంబా అధ్యక్షత వహించనున్నారని ఆయన స్పష్టం చేశారు. అందు లో భాగంగా గురువారం నాడు, సి ఆర్ పి ఎఫ్ 212 బెటాలియన్ ప్రధాన కార్యాలయం "స్వచ్ఛతా హి సేవ-2025" ప్రచారం కింద ఒక ప్రత్యేక ప్రచారాన్ని (దేశవ్యాప్త శ్రమదానం మరియు ఏకకాలంలో శుభ్రపరిచే ప్రచారం అంటే "ఒక రోజు, కలిసి, ఒక గంట") విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఈ బెటాలియన్ ఎంచుకున్న స్థలం "హనుమాన్ ఆలయం", ఏటపక్క మరియు బెటాలియన్ ప్రధాన కార్యాలయంలో ఉదయం 08 గంటల నుండి ఉదయం 09 గంటల వరకు అందరు భాగస్వామితో నిర్వహించామని అన్నారు. ఈ ప్రచారం కింద, ఆలయం/బెటాలియన్ ప్రధాన కార్యాలయం మరియు దాని చుట్టుపక్కల ప్రాంతాలను శుభ్రం చేశారు మరియు చెట్లు మరియు మొక్కలను కలుపు తీయడం మరియు శుభ్రపరచడం ద్వారా ఆ ప్రాంతాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చగలుగుతున్నామని స్పష్టం చేశారు, , దీనిని ఆ ప్రాంత స్థానిక ప్రజలు ఎంతో అభినందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో, శ్రీ బాలాజీ బి. సహాయక్ మా సమక్షంలో పరిశుభ్రత ప్రతిజ్ఞ చేశారు. మరియు డాక్టర్ బి. నిఖిల్ కుమార్ మరియు బెటాలియన్‌లోని అన్ని సబార్డినేట్ అధికారులు మరియు ఇతర సిబ్బందితో పాటు గ్రామస్తులు మరియు పాఠశాల విద్యార్థులు కూడా పాల్గొన్నారు. కమాండెంట్ 212 బెటాలియన్ ఈ ప్రచారం కార్యక్రమం గురించి ప్రత్యేకంగా గ్రామస్తులు మరియు విద్యార్థులకు తెలియజేసింది మరియు వారి పరిసర ప్రాంతాలలో ఎప్పటికప్పుడు ఇటువంటి ప్రచారాలు కార్యక్రమాలను నిర్వహించాలని వారికి అవగాహన కల్పించింది.

# మాకు న్యాయం చేయండి

- రోడ్డు ప్రమాదం సమయంలో బంగారం నగలు మాయం చేశారు
- పోలీసుల నిర్లక్ష్యమే నష్టానికి కారణం..?
- విలేకరుల సమావేశంలో బాధితురాలు ఇంటూరి ధనలక్ష్మీ




**సి కె న్యూస్ ప్రతినిధి:** టూ వీలర్ పై వెళ్తున్న నన్ను, బోదేపుడి నరేష్ ను కారుతో ఢీకొట్టి, మాకు తీవ్ర గాయాలైన ఘటనలో కేసు నమోదైనప్పటికీ తిరిగి కేసు క్లోజ్ చేయడం వల్ల మాకు న్యాయం జరగలేదని, ఇంటూరి ధనలక్ష్మీ ఆరోపించారు.

ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఇంటూరి ధనలక్ష్మీ మాట్లాడుతూ... అక్టోబర్ 14, 2022న వైరా బ్రిడ్జి పై టూ వీలర్ తో వెళ్తున్న మమ్మల్ని వెనుకనుంచి కారు డీ కొట్టి యాక్సిడెంట్ జరగడం వలన మూడు దంతాలు ఊడిపోయి కాలు ఫ్యాక్చర్ అయి, తలలో రక్తం గడ్డకట్టి స్పృహలో లేని మమ్ములను అంబులెన్స్ డ్రైవర్ ప్రభుత్వ ఆసుపత్రికి కాకుండా ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లాడని, మా బ్యాగులో ఉన్న డబ్బులు, బంగారు వస్తువులు పోయాయని, అంబులెన్స్ డ్రైవర్ పై అనుమానం వ్యక్తం చేశారు. వైద్యం చేయించుకోవడానికి రూ. 5లక్షలు ఖర్చు అయ్యాయని తెలిపారు. వైరా పోలీసులు యాక్సిడెంట్ చేసిన కారును గుర్తించలేదని, పట్టించుకోకుండా మాకు అన్యాయం చేశారని ఆరోపించారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి, న్యాయం చేయాలని వేడుకుంది.

యాక్సిడెంట్ చేసిన కారులోని ఓ మహిళ అంబులెన్స్లో హాస్పటల్ వరకు వచ్చిందని, మా బ్యాగులు వస్తువులు అన్నీ కూడా అంబులెన్స్ డ్రైవర్, అంబులెన్స్ లో వచ్చిన మహిళ వద్ద ఉన్నాయని, వాటికి సంబంధించిన సిసి ఫుటేజ్ లో కనిపిస్తున్న కూడా పోలీసులు వారిని గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు లక్షల వరకు ఖర్చు అయిందని బంగారం నగలు పోయి నష్టానికి గురయ్యామని, కేసును దర్యాప్తు చేయాల్సిన పోలీసులు ఆ కేసును నీరు కార్చి క్లోజ్ చేయటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల నిర్లక్ష్యం వల్ల తనకు అన్యాయం ఎదురైందని, ఈ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బంగారం నగలు చోరీ చేసిన అంబులెన్స్ డ్రైవర్ పై అదేవిధంగా అంబులెన్స్ లో వచ్చిన మహిళపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమకు న్యాయం జరిగేవరకు ఎంతవరకు అయినా పోరాడుతామని అన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ జటాయువు ఆధ్వర్యంలో ఫార్మాసిస్ట్ డే.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 25,**భద్రాచలం లయన్స్ క్లబ్ ఆఫ్ జటాయువు అధ్యక్షులు నక్క వెంకన్న ఆధ్వర్యంలో సభ్యుల లయన్ కామేష్ పుట్టినరోజు వేడుక గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పుట్టినరోజు సందర్భంగా కామేష్ తో పాటు విజయసాయిరెడ్డి మరికొందరు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. అదేవిధంగా గురువారం ప్రపంచ ఫార్మాసిస్ట్ ఈ సందర్భంగా ఫార్మసిస్ట్ దుర్గపు నాగరాజు కి లైన్స్ క్లబ్ ద్వారా సన్మానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో లైన్స్ ప్రెసిడెంట్ నక్క వెంకన్న, శాంతరావు, కామేష్, విజయభాస్కర్ రెడ్డి, ఆర్ అండ్ బి శ్రీను , బ్యాంకు రెడ్డి, మహేంద్ర, గుప్తా, శ్రీనివాస్ రావు, రమణ , దత్తు తదితరులు పాల్గొన్నారు.

# సీతయ్యకు నివాళులర్పించిన మండల టిఆర్ఎస్ నాయకులు



**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి.**నాగులవం చ గ్రామంలోని సీనియర్ నాయకులు వంకాయలపాటి సీతయ్య అకాల మరణానికి చింతిస్తూ వారికి భౌతికాయాన్ని నివాళు లర్పిస్తున్న మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు సీతయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు టిఆర్ఎస్ మంకె న రమేష్ గురజాల హనుమంతరావు బొడ్డు వెంకట రామయ్య గడ్డం శీను వంకాయలపాటి లచ్చయ్య వంకాయలపాటి సత్యనారాయణ కొమ్మినేని వెంకటేశ్వర్లు వీరబాబు షేక్ మదర్ గోగుల నరసరావు లాయర్ లక్ష్మీనారాయణ పర్సగా ని కొండలు ముప్పిడి వెంకన్న గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన సిపిఐ 25వ జాతీయ మహాసభలు.





**జాతీయ కార్యవర్గ సభ్యులుగా మరోసారి కూనంనేని ఎన్నిక.**

**జాతీయ కౌన్సిల్ సభ్యులుగా సాబీర్ పాషా తొలిసారి ఎంపిక.**

**హర్షం వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు...**

**కొత్తగూడెం సీ కే న్యూస్ :** ఐదు రోజులపాటు పంజాబ్ రాష్ట్రం లోని చండీఘర్లో జరిగిన సిపిఐ 25వ జాతీయ మహాసభలు గురువారంతో ముగిశాయి. ఈ మహాసభకు భద్రాద్రి జిల్లా నుంచి తొమ్మిదిమంది ప్రతినిధులుగా పాల్గొన్నారు. గురువారం జరిగిన జాతీయ సమితి ఎన్నికల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే, కొత్తగూడెంకు చెందిన కూనంనేని సాంబశివరావు జాతీయ కార్యవర్గ సభ్యులుగా తిరిగి ఎన్నికయ్యారు. జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాకి తొలిసారిగా జాతీయ సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు. జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన కూనంనేని ఐదు దశాబ్దాలుగా సీపీఐలో కీలకపాత్ర పోషిస్తున్నారు. 2005 నుంచి 2009 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2009లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిశారు. తిరిగి 2023లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి ఎన్నికై ప్రస్తుతం ఎమ్మెల్యేగా, రాష్ట్ర కార్యదర్శిగా కూనంనేని కొనసాగుతున్నారు. జాతీయ సమితి సభ్యులుగా తొలిసారిగా ఎన్నికైన సాబీర్ పాషా విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీలో చురుకైన పాత్ర పోషించి యువజన నాయకునిగా, కార్మిక ఉద్యమాల్లో తనదైన భూమిక పోషించారు. 1995లో ఏఐఎస్ఎఫ్ కొత్తగూడెం కార్యదర్శిగా పనిచేస్తూ సిపిఐ సభ్యత్వం తీసుకున్నారు. ఏడు సవత్సరాలపాటు విద్యార్థి విభాగం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిగా విధులు నిర్వహించారు. 2001లో ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి ఏపి రాష్ట్రకార్యదర్శిగా బాధ్యలు చేపట్టారు. పార్టీ అవసరాల నిమిత్తం 2002 కొత్తగూడెం పట్టణ సిపిఐ కార్యదర్శిగా ఎంపికయ్యారు. 2005 నుండి 2010 వరకు కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన 2009-2017 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శిగా పనిచేసిన ఆయన జిల్లా ఏర్పడిన నాటి నుంచి కార్యదర్శిగా కొనసాగుతున్నారు. అయన జాతీయ సమితిసభ్యులుగా ఎంపికకావడం పట్ల పలువురు హార్యంవ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్బంగా సాబీర్ పాషా మాట్లాడుతూ చిన్ననాటి నుండి వామపక్ష భావాజాలంతో పెరిగిన తనను పార్టీ గుర్తించిందని, తనపై పెట్టిన పెద్ద బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ పురోభివృద్ధి కృషి చేయనున్నట్లు తెలిపారు.

# గొప్ప గాయకుడిగా దేశం యావత్తు గర్వించదగిన మహోన్నత వ్యక్తి ఎస్.పి బాలసుబ్రమణ్యం.

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 25,**
గొప్ప గాయకుడిగా భారతదేశం యావత్తు గర్వించ దగిన మహోన్నత వ్యక్తి ఎస్ పి బాలసుబ్రమణ్యం అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గాన గాంధర్వుడు ఎస్ పి బాలసుబ్రమణ్యం వర్ధంతి సందర్భంగా కాసిం మెగా ఈవెంట్స్, భాష శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి పాల్వంచ కళాకారుల ఆధ్వర్యంలో బాలు వర్ధంతి వేడుకలు నిర్వహించారు. గురువారం స్థానిక మున్సిపల్ రోడ్ లో బాలసుబ్రహ్మణ్యం పాటల కచేరి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కొత్వాల జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ బాలసుబ్రమణ్యం తన గేయాల తో తెలుగు రాష్ట్రాలను ఉర్రూతలూగించిన గాయకుడు అన్నారు.వేలాది మంది కళాకారులను ప్రోత్సహించి వారిని గాయకులుగా తీర్చిదిద్దిన వ్యక్తి ఎస్ పి అని కొత్వాల అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్.కె కాసిం, ఎస్.కె భాషా, పాకాలపాటి రోశయ్య చౌదరి,వేముల కొండలరావు, రసూల్,సిర్దు ,మౌలా,మహబూబ్, వసంత్, మోహన్, రాంబాబు టిఆర్ఎస్ నాయకులు మంతపురి రాజు గౌడ్,సింధు తపస్వి,కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, ఎస్విఆర్ కే ఆచార్యులు,వై వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, ఎస్కే చాంద్ పాషా,డిష్ నాగేశ్వరరావు,సందు ప్రభాకర్ ధర్మసోత్ ఉపేందర్ నాయక్, పాతూరి రామ్మోహన్ రెడ్డి, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వంద పడకల హాస్పిటల్ ని వెంటనే ప్రారంభించాలి

**మడుపల్లి గోపాలరావు**

**సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి.**

**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య :**మధిర పట్టణంలో నిర్మించిన 100 పడకల హాస్పిటల్ ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ మధిర మండల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక వంద పడకల హాస్పిటల్ నుండి మధిర పట్టణంలోని పాత హాస్పటల్ వరకు పాద యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ పాదయాత్ర కార్యక్రమంలో సిపిఎం పార్టీ శ్రేణులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై 100 పడకల హాస్పిటల్ ని వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఎందుకు హాస్పటల్ ని ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ మధిర మరియు పరిసర ప్రాంతాల్లోని ప్రజలు తీవ్రమైన అనారోగ్యాలతో బాధపడుతూ ఖమ్మం మరియు విజయవాడ సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ స్థానిక కాంగ్రెస్ నాయకత్వం గుర్తించి వారి సమస్యలను అర్థం చేసుకొని ప్రభుత్వానికి తెలియజేసి బట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో విఫలమయ్యారని అన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మండలంలో అనేకచోట్ల వైరల్ జ్వరాలతో యాక్సిడెంట్లు భారిన పడిన రోగులు గుండె మరియు ఊపిరితిత్తులు మహిళల సమస్యలు పిల్లల ఆరోగ్య సమస్యలు డయాలసిస్ సమస్యలతో సతమతమవుతున్న రోగులకు అందుబాటులో ఉన్న హాస్పటల్ ను ప్రారంభించకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు? ఏమైనా ప్రాథమిక అవసరాలు ఉంటే డాక్టర్లను కేటాయించాల్సి ఉంటే ఇంకా నిర్మించాల్సిన ఏర్పాటు చేయాల్సిన పరికరాలు ఉంటే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న బట్టి విక్రమార్క తన సొంత నియోజకవర్గంలో ఉన్న హాస్పటల్ పై ఎందుకు దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు హాస్పిటల్ ప్రారంభించాలని చేస్తున్న ఆందోళనకారులపై విమర్శలు చేయడం కాదని వెంటనే హాస్పిటల్ ప్రారంభిస్తే పేద మధ్యతరగతి సాధారణ ప్రజలకు ఉపయోగపడుతుందని ఆ విషయంపై దృష్టి సారించాలని తెలియజేశారు. రాజకీయ కక్షలు రాజకీయ విభేదాలతో అభివృద్ధి ముందుకు నడవదని ప్రజలకు నష్టం జరుగుతుందని అన్నారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నర్సింహారావు నాగేశ్వరరావు దివ్వెల వీరయ్య మంద సైదులు పడకంటి మురళి మద్దాల ప్రభాకర్ తేలపోలు రాధాకృష్ణ ఓట్ల శంకర్రావు నాయుడు శ్రీరాములు గౌరరాజు ధనలక్ష్మి పుచ్చకాయల కిషోర్ పెంటి వెంకట్రావు సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ అనిల్ కుమార్ కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



# ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు....





- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మంగలితండ గ్రామంలో 3 కోట్ల 31 లక్షల రూపాయలు అభివృద్ధి పనులు మంజూరు
- కూసుమంచి మండలంలో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ, సైడ్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్ 25:**ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ పేదలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం కూసుమంచి మండలం మంగలి తండ గ్రామంలో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మంగలి తండ గ్రామంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 30 లక్షల 50 వేల రూపాయలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, ఈరోజు అదనంగా మరో 15 లక్షలు రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు .

కోటి 63 లక్షల రూపాయలతో మంగళి తండా నుంచి దుబ్బ తండ వరకు బీటి రోడ్డు మంజూరు చేసుకున్నామని, త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. మంగళి తండా గ్రామానికి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 3 కోట్ల 31 లక్షల రూపాయలు అభివృద్ధి పనులు మంజూరు చేసామని అన్నారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ 200 యూనిట్ల ఉచితవిద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా సహాయం 12 వేలకు పెంపు, సన్న బియ్యం సరఫరా, 11 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ, పాత రేషన్ కార్డులలో 17 లక్షల కొత్త పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

సన్న వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతిల్లు అందించే పథకం నిర్లక్ష్యం చేసిందని, ప్రజా ప్రభుత్వం 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో మూడు విడతల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు.

అనంతరం మంత్రివర్యులు ఈశ్వర మాదారం గ్రామంలో 10 లక్షలతో, తళ్లగడ్డ తండా గ్రామంలో 10 లక్షలతో, పెరిక సింగారం గ్రామంలో 35 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, భగత్ వీడు గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న సైడ్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు.

పెరికసింగారం గ్రామంలో మంత్రి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఇఇ పవార్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్



రవికుమార్, ఎంపిడివో రామచంద్ర రావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటూరి భద్రమ్మ కు వద్దిరాజు నివాళి



**సి కె న్యూస్ ప్రతినిధి కూసుమంచి :** బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాతృమూర్తి స్వర్గీయ ఇంటూరి భద్రమ్మ కు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉప నేత వద్దిరాజు రవిచంద్ర నివాళులు అర్పించారు. కూసుమంచి మండలం గోపాలరావుపేట లో గురువారం జరిగిన భద్రమ్మ పెద్దకర్మకు ఎంపీ రవిచంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, బానోత్ చంద్రావతి తదితరులతో కలిసి నివాళులు అర్పించిన అనంతరం శేఖర్ ను కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## ఎంపీ వద్దిరాజు ఖమ్మంలో జరిగిన

# బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో దిశానిర్దేశం

**ఖమ్మం, సీ కే న్యూస్ ప్రతినిధి,**రాష్ట్రంలో పాలన పూర్తిగా కుంటుపడిపోయిందని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు గొప్పగా అమలు చేసిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు తిరిగి అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. అధికార పార్టీ నాయకులు ప్రతిపక్షానికి చెందిన వారిని బెదిరించడం,ప్రశ్నించిన వారిపై అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తూ "డైవర్షన్ పాలిటిక్స్"చేస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా ఖమ్మంలోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసం ఆవరణలో గురువారం జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎంపీ రవిచంద్ర మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు తదితర ప్రముఖులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తూర్పారాబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాలను పట్టుకు తిరుగుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును పూర్తిగా విస్మరించారన్నారు. యూరియా కోసం రైతన్నలు రోజుల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సి వస్తున్నదని,పింఛన్ల మొత్తాన్ని పెంచుతామని ఇచ్చిన హామీని గాలికొదిలేశారని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతామని కామారెడ్డి బహిరంగ సభ నుంచి ఇప్పటిదాకా ఊదరగొట్టిన కాంగ్రెస్ నాయకులు

స్థానిక సంస్థలకు ఇప్పట్లో ఎన్నికలు పెట్టే పరిస్థితి కనిపించడం లేదన్నారు.అన్ని వర్గాల ప్రజల బాగోగులు, శ్రేయస్సును ఎల్లప్పుడూ కాంక్షించే కేసీఆర్ తెలంగాణ తొలి శాసనసభ సమావేశాలల్లోనే మహిళలు, బీసీలకు చట్టసభల్లో 33 శాతం చొప్పున రిజర్వేషన్స్ అమలు చేయాలని కోరుతూ తీర్మానించి కేంద్రానికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ బీసీలు, బడుగు బలహీన వర్గాలకు మేలు చేయాలన్న చిత్తశుద్ధి కలిగిన గొప్ప నాయకుడని ఎంపీ రవిచంద్ర కొనియాడారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ వంటి చోట్ల కూడా విద్యుత్ కోతలు నిత్యకృత్యంగా మారాయని, కేసీఆర్ పాలనలో ఎటువంటి అంతరాయం లేకుండా నాణ్యమైన కరెంట్ సరఫరా జరిగిందని ఎంపీ వద్దిరాజు వివరించారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం తథ్యమన్నారు, అజయ్ నేతృత్వంలో కార్యకర్తలు కార్యోన్ముఖులై ఖమ్మం నగరం చుట్టూరా ఉన్న గ్రామాలలో పార్టీని గెలిపించుకుంటూ ముందుకు సాగాలన్నారు. ఆ విధంగా మనమంతా మరింత సంఘటితమై ఈ ఉమ్మడి జిల్లాలోని అత్యధిక అసెంబ్లీ సీట్లను గెలిపించుకుని ఇతర పార్టీ నాయకుల ఆశలను వమ్ము చేసి కేసీఆర్ ను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుందామంటూ ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు. ఇటీవల అమెరికా పర్యటనను దిగ్విజయంగా పూర్తి చేసుకుని పుట్టినగడ్డకు విచ్చేసిన ఎంపీ రవిచంద్రను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శాలువాతో సత్కరించారు. సమావేశానికి హాజరైన వారికి ఎంపీ వద్దిరాజు బతుకమ్మ,దసరా, దేవీ శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ,"జై కేసీఆర్ జైజై కేసీఆర్" అంటూ నినాదాలిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కూరాకుల నాగభూషణం, గుండాల కృష్ణ, (ఆర్జేసీ), పగడాల నాగరాజు, రాకేష్ రెడ్డి,ఖమర్, నాగచంద్రారెడ్డి, వీరన్న తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



# భక్తుడు పై దాడిని ఖండించిన భద్రాచలం విశ్వహిందూ పరిషత్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 25,** భద్రాచలం గోదావరి నది స్థానాలు ఘాట్ వద్ద భక్తుడి పై అక్కడ వ్యాపారస్తుడు దాడి చేయడం జరిగింది, దానిని ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్ భద్రాచలం ప్రఖండ ఆధ్వర్యంలో పంచాయతీ ఈఓని ఆ వ్యక్తిపై తగు చర్యలు తీసుకొని ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరడం జరిగింది. పుణ్యక్షేత్రాని కి విచ్చేస్తున్నటువంటి భక్తులకు అధిక రేట్లు విక్రయిస్తున్న వ్యాపారస్తులు తీరు మార్చుకోవాలని ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో అవులూరి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కార్యదర్శి ఏకే నాయుడు జిల్లా విశేష సంపర్క్ ప్రముక్ రాఘవ ప్రకండ అధ్యక్షులు తిరుపతి రావు కార్యదర్శి నాగేశ్వరరావు ఉపాధ్యక్షులు సిద్ధార్థ కార్యకర్త రమేష్ పాల్గొన్నారుద

# దుర్గమ్మ పూజలో పాల్గొన్న నాగ సీతారాములు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 25,** కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని సింగభూపాలెం గ్రామంలో దేవి శరన్నవరాత్రుల వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు . మండప కమిటీ ఆహ్వానం మేరకు టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు సింగభూపాలెం గ్రామంలో గల దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు . ఈ సందర్భంగా నాగ సీతారాములు మాట్లాడుతూ కనకదుర్గమ్మ దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో , ఆరోగ్యంగా , అష్టైశ్వర్యాలతో , పాడిపంటలతో గ్రామాల వెలసిల్లాలని ఆయన ఆకాంక్షించారు . అనంతరం మండప కమిటీ సభ్యులు నాగ సీతారాములకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో మండప కమిటీ సభ్యులు , గ్రామ పెద్దలు పాల్గొన్నారు .

# బతుకమ్మ సంబరాలలో ఆడి పాడిన మాజీ జడ్పీటీసీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 25,** బూర్గంపాడు మండలం సోంపల్లి గ్రామ పంచాయతీ లో మహారాజ్ కాలనీ (ఎస్సీ కాలనీ) మరియు బీసీ కాలనీలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలతో కలిసి ఆడి పాడిన బూర్గంపాడు మండల మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత గారు, వారితో పాటు మొరంపల్లి బంజర మాజీ వార్డ్ మెంబర్ కామిరెడ్డి పద్మ, సొసైటీ డైరెక్టర్ తోకల అనిత, గ్రామ కమిటీ అధ్యక్షులు బోరం శ్రీను, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దానిగురి నాగేశ్వర రావు, కనుకు సీతయ్య కనుక రాఘవులు, పండగ నాగేశ్వరరావు, పండగ రాములు, జాజి వెంకట రమణయ్య, ప్రజాపక్షం సీనియర్ రిపోర్టర్ బర్ల జోషి, గ్రామపెద్దలు గాదె నర్సిరెడ్డి, మరియు గ్రామ పెద్దలు, మహిళలు చిన్నారులు, యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**ఖమ్మం సెప్టెంబర్ 25 సీ కే న్యూస్ ప్రతినిధి,**జిల్లాలో అనారోగ్యం బారినపడ్డ బాధితులకు తన సిఫారసు మేరకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర గురువారం పంపిణీ చేశారు. జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన సుమారు 12 మంది బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు విడుదల కాగా వాటిని బుర్హాన్ పురంలోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన అందజేశారు.ఈ కార్యక్రమం లో ఖమ్మం నగర బీఆర్ఎస్ కార్పొరేటర్లు తోట రామారావు, తోట వీరభద్రం, తెలంగాణ ఉద్యమకారులు పసుపులేటి నాసరయ్య, పగడాల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## మూడేళ్లు కష్టమేనా?

వైసీపీ అధినేత జగన్ మూడేళ్లు పార్టీని నడపటం అంత సులువు కాదు. కేవలం ఆర్థిక సమస్యలు కాదు. నేతలను కాపాడుకోవడం కష్టంగా మారనుంది. గత ఐదేళ్లలో తాను అవలంబించిన వైఖరి ఇప్పుడు కూటమి ప్రభుత్వం అనుసరిస్తుంది. అందులో ఎలాంటి సందేహం లేదు. గతంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేవలం ఒక సామాజికవర్గాన్ని లక్ష్యంగా చేసుకుని పాలన చేసిందన్న విమర్శలు వినిపించాయి. రాజధాని అమరావతి నిర్మాణాన్ని చేపట్టకపోవడం కావచ్చు. టీడీపీకి నిధులు సమకూర్చే వారి పరిశ్రమలపై ఉక్కుపాదం మోపడం కావచ్చు. మైనింగ్ చేసుకుంటున్న అనేక మంది టీడీపీ నేతలకు వందల కోట్ల జరిమానాలు విధించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అదే సమయంలో అనేక మందిపై కేసులు కూడా నమోదు చేశారు.

**ట్రెండ్ ఛేంజ్ చేసి...**

అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఒకింత గత ప్రభుత్వం అనుసరించిన విధానంలో కొంత ఛేంజ్ చేసింది. జగన్ కు అనుకూలమైన సామాజికవర్గాన్ని టార్గెట్ చేసినట్లు కనిపించకుండా జగన్ చుట్టూ ఉన్న కోటరీపై మాత్రం వేటు వేస్తుంది. అందుకే అనేక కేసులు జగన్ కు వెన్నంటి ఉన్న వారిపై కేసులు నమోదవుతున్నాయి. ఒకటి కాదు రెండు కాదు.. వరస కేసులు నమోదవుతూ నెల తరబడి జైలులోనే నేతలు మగ్గాల్సి వస్తుంది. కొద్దిగా ట్రెండ్ మార్చిన కూటమి సర్కార్ ఒక కేసులో బయటకు వచ్చినా మరొక కేసును బయటకు తెచ్చి నెలల తరబడి జైలు నుంచి బయటకు రాకుండా చేయడంతో ఒకింత నేతల్లో వణుకు మొదలయింది.

**ఆప్తులుగా ఉన్న వారిని...**

ఇందుకు గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, మాజీ మంత్రి కాకాణి గోవర్థన్ రెడ్డి నిదర్శనమంటున్నారు. ఇక జగన్ కు అత్యంత ఆప్తులుగా ఉన్న పెద్దిరెడ్డి కుటుంబంపై కూడా కూటమి సర్కార్ కన్నెర్ర జేసింది. మిథున్ రెడ్డి ఇప్పటికే మద్యం కేసులో జైలుకు వెళ్లారు. తర్వాత పెద్దిరెడ్డి కూడా వెళ్లడం ఖాయమంటున్నారు. మరొక నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కూడా మద్యం కేసులోనే అరెస్టయ్యారు. ఇలా జగన్ కు దగ్గరగా ఉన్న నేతలను కూటమి ప్రభుత్వం లక్ష్యం చేయడం, వారు జైలుకు వెళ తుండటం జగన్ ను ఖచ్చితంగా ఇబ్బంది పెట్టేదేనని చెప్పాలి. న్యాయపరమైన అన్ని రకాలుగా సాయం అందచేస్తున్నప్పటికీ వారి అనుచరుల్లోనూ భయం మొదలయిందనే అంటున్నారు.

**జగన్ తో పాటు...**

ఇక తర్వాత రోజుల్లో జగన్ కు మిగిలిన సన్నిహిత నేతలపై కూడా వరస కేసులు నమోదయ్యే అవకాశాలున్నాయన్న ప్రచారం జరుగుతుంది. అందులో చాలా పేర్లు బయటకు వస్తున్నాయి. అందుకే జగన్ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పిలుపు నిచ్చిన కార్యక్రమాల్లో నేతలు పాల్గొనేందుకు ఒకింత జంకుతున్నారని అంటున్నారు. మరొకవైపు జగన్ కూడా అరెస్ట్ అవుతారని కూడా పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. అదే జరిగితే పార్టీని లీడ్ చేసే వారు ఎవరన్న దానిపై కూడా పార్టీలో చర్చ ప్రారంభమయింది. అయితే జగన్ అన్నింటికీ సిద్ధమయ్యారని, ఆయన అన్ని సమస్యలను ఎదుర్కొనడానికి మానసికంగా రెడీ అయిపోయారని బయటకు అంటున్నా జగన్ కు మాత్రం ఈ నాలుగేళ్ల పార్టీని నడపటం అంతకు ముందు అంటే 2014 నుంచి 2019 వరకూ నడిపినంత సులువు కాదన్నది మాత్రం వాస్తవమనే చెప్పాలి.

# ఇదేం వంటకం రా నాయినా... అక్కడ కూరల్లో మసాలాకు బదులు మట్టి వేస్తారట


ప్రస్తుత రోజుల్లో మసాలే లేనిదే ముద్ద దిగని వారు లోకంలో చాలా మంది ఉన్నారు. వెల్లుల్లి.. అల్లం... దాల్చిన చెక్క.. మసాలా దినుసులను దట్టంగా కూరకు పట్టిస్తే.. నా సామిరంగా ఆ రుచే వేరు..ఇక ఆ వీధిలోని వారందరూ పిన్ని... అత్త అని వరుసలు కలుపుతూ.. భోజనం వేళకు ఆ ఇంటికి వాలిపోతారు. కాని ఓ దీవిలో నివసించే ప్రజలు మసాలా దినుసులకు బదులు మట్టితో కూరలు చేస్తారట.. ఏమిటి మట్టితో కూరలు అని అనుకుంటున్నా.. ఇది నిజమండి.. అది కాస్త పర్యాటక ప్రదేశం కావడంతో టూరిస్టులు కూడా ఆ వంటకాలను లొట్టలేసుకుకొని లాగించేస్తారట.. కూరల్లో మట్టి విషయం ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. . . .

ఇండియన్ వంటకాల్లో మసాలకు ఉన్న స్థానం ప్రత్యేకం. నాన్ వెజ్ వంటలకు ఘాటైన మసాలా వేస్తే వాసన వీధి చివర వరకూ వెళ్లాల్సిందే. ఒక్క నాన్ వెజ్ ఏంటి.. వెజ్ కర్రీస్ లో కూడా మసాలాలు వేస్తే ఆ రుచే వేరు. చాలామంది మసాలు లేకుండా ఏ వంట వండరేమో కదా..వివిధ దేశాల ప్రజలు వారి వారి రుచికితగ్గట్లు మసాలను తమ వంటకాల్లో దట్టిస్తుంటారు. కాని ఓ దీవి ప్రజలు కూరల్లో మసాలాకు బదులు మట్టి వేసి వండుతారట.

ఆ దీవిలో ఆహార కొరత లేదు. ఏవి తినాలన్నా లభిస్తాయి. కానీ అక్కడి ప్రజలు మట్టిని తింటారు. అంటే... భోజనం బదులు మట్టిని తింటారని కాదు... వారు వండే వంటల్లో పోపులు, సుగంధ ద్రవ్యాల బదులు మట్టిని వాడుతారు. అదే వారికి ఎంతో టేస్టీగా ఉంటుంది. నిజానికి అది తినదగ్గ మట్టే. ఎందుకంటే... ఆ దీవిలో ఓ రంగుల పర్వతం ఉంది. చూడటానికి ఎంతో అందంగా ఉంటుంది. పర్వతాన్ని మొత్తం తినవచ్చు. ప్రపంచంలో తినదగ్గ పర్వతం అది ఒక్కటే. అదాని అసలు పేరు హెూర్మజ్ దీవి ఇరాన్ పక్కన పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో... సముద్రంలో ఉంటుంది. ఇరాన్ తీరానికి 8 కిలోమీటర్ల దూరంలో కనిపిస్తుంది.

ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా ఈ ఐలాండ్‌లోని పర్వతాలు వివిధ వర్ణాల్లో కనిపిస్తూ కనువిందు చేస్తాయి. అందుకే ఈ ప్రాంతాన్ని రెయిన్‌బో ఐలాండ్ అని కూడా అంటారు.. ఇక్కడి ఒక్కో రంగు పర్వతం ఒక్కో రుచిగల మట్టిని కలిగి ఉంటుందట. దీంతో స్థానిక ప్రజలు ఈ పర్వతాల మట్టిని మసాలా దినుసులు కలిపినట్టు






కలిపేసి.. వంటల్లో వేస్తారు.. ఇక్కడి మట్టిలో ఐరన్‌తోపాటు 70 రకాల ఖనిజాలున్నాయట. దీంతో ఈ మట్టి మసాలాలు రుచికరంగా ఉండటమే కాదు.. ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని స్థానికులు అంటున్నారు.

ఈ ఐలాండ్‌లోని పర్వతాల్లో ఖనిజాలు నిక్షిప్తమై ఉన్నాయని, అవే కాలక్రమంలో మట్టిలో కలిసిపోయాయని భౌగోళిక శాస్త్రవేత్తలు తెలిపారు. అయితే, మట్టికి రుచి ఉండటం ఆశ్చర్యకరమైన విషయమన్నారు. ఇక్కడి ప్రజలు ఆ రుచిని గుర్తించి వంటల్లో ఉపయోగిస్తున్నారని వెల్లడించారు. ఈ రంగురంగుల పర్వతాలను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే పర్యటకులు వస్తారు. వారు కూడా హర్ముజ్ ఐలాండ్ ప్రత్యేక వంటలను రుచి చూసి ఫిదా అవుతుంటారు. ఆ దీవికి పర్యాటకులు వెళ్తే రకరకాల వంటలు టేస్ట్ చూడవచ్చు. కచ్చితంగా అవి ప్రత్యేక రుచితోనే ఉంటాయి. ఎందుకంటే... ఆ తినదగ్గ పర్వత మట్టి ప్రత్యేకత అది. మనం వంటల్లో సుగంధ ద్రవ్యాల్ని ఎలా చేర్చుతామో... వాళ్లు అలా... రకరకాల రంగుల మట్టిని వంటల్లో వేస్తారు. సువాసన, అదిరిపోయే రుచి వస్తుంది. ఆ రంగుల మట్టిలో కొన్ని రంగులు పుల్లగా ఉంటాయి... కొన్ని తియ్యగా ఉంటాయి. టూరిస్టులు వెళ్లినప్పుడు తాజా చేపల్ని పట్టి... వాటిని వండి... ఆ మట్టిని వేసి... సెర్వ్ చేస్తారు. అది పర్యాటకులకు బాగా నచ్చుతుంది. వాళ్లు తయారుచేసే ఓ రకమైన సాస్‌ని రెండు రోజులు ఎండలో ఉంచుతారు. తర్వాత దానితో సురాగ్ ( భోజనం వండుతారు. అది చాలా కలర్‌ఫుల్‌గా ఉంటుంది. ఇరాన్‌తోపాటూ... విదేశీ పర్యాటకులకు అది ఎంతో ఇష్టం.

ఆ పర్వతం విచిత్రంగా కనిపిస్తుంది. ఆ పర్వతంలో తెలుగు, ఎరుపు, గ్రీన్, బ్రౌన్, ఎల్లో, బీజ్, గోల్డ్ ఇలా చాలా రంగులుంటాయి. అది ఓకే గానీ మట్టిని తింటే ఏమీ కాదా అనే డౌట్ మనకు ఉండొచ్చు. భౌగోళికంగా చూస్తే... నిజానికి అది మట్టి కాదు. అవన్నీ రకరకాల ఖనిజాలు. అందులో ఉప్పు కూడా ఉంటుంది. అందువల్లే అవి కలిపిన ఆహారం ఆరోగ్యకరమైనదిగా తేల్చారు. 60 కోట్ల సంవత్సరాల కిందట... ఈ దీవి పూర్తిగా సముద్రంలో ఉండేది. 50వేల సంవత్సరాల కిందట భూకంపాల వల్ల ఇది సముద్రం నుంచి పైకి లేచింది. అక్కడి సముద్ర తీరాలు కూడా కాలుష్యం లేకుండా చూడచక్కగా ఉంటాయి. అక్కడికి వెళ్లిన వాళ్లు తమతో అక్కడి మట్టిని కొనుక్కొని తెచ్చుకోవచ్చు. ఇందుకోసం బాటిళ్లలో మట్టిని అమ్ముతారు.కూర్చొని తింటే కొండలైనా కరిగిపోతాయంటారే... అందుకు ఈ దీవే బెస్ట్ ఎగ్జాంపుల్. ఆ రంగుల పర్వతం క్రమక్రమంగా తరిగిపోతోంది. అందువల్ల ఈ దీవి ప్రత్యేకతను కాపాడేందుకు ఇరాన్ పర్యావరణ డిపార్ట్‌మెంట్ ప్రయత్నిస్తోంది. భవిష్యత్ తరాలకు కూడా ఇది ప్రత్యేకతను పంచేలా చర్యలు తీసుకుంటోంది.

# వ్యాయామంతో ప్రయోజనాలు పురుషుల కంటే మహిళలకే ఎక్కువట!

- అమెరికన్ కార్డియాలజీ జర్నల్ లో ఆసక్తికర అధ్యయనం
- వ్యాయామం వల్ల మహిళల్లో మరణ ముప్పు 24 శాతం తగ్గుతోందని వెల్లడి
- పురుషుల్లో అది 15 శాతమేనని వివరణ

ఆడ, మగ అని కాకుండా ప్రతి ఒక్కరికీ శారీరక వ్యాయామం తప్పనిసరి. దేహం ఆరోగ్యంగా, సాఫీగా తన జీవక్రియలను నిర్వర్తించడానికి, బలంగా తయారవడానికి వ్యాయామం తోడ్పడుతుంది. అయితే, జర్నల్ ఆఫ్ ద అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీలో ప్రచురితమైన ఓ కథనం ఆసక్తికర అంశాలను వెల్లడించింది. వ్యాయామం వల్ల పురుషుల కంటే మహిళలకే ఎక్కువ ప్రయోజనాలు కలుగుతున్నాయని ఆ అధ్యయనం చెబుతోంది. ట్రెడ్ మిల్ పై వాకింగ్ చేయడం, స్పోర్ట్స్ లో పాల్గొనడం, రన్నింగ్ చేయడం వంటి ఎక్సర్ సైజులు పురుషులు, స్త్రీలు సమానంగా చేసినా... మహిళలకే అధిక లాభం కలుగుతోందంట. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల మహిళల్లో అకాల మరణం ముప్పు 24 శాతం తగ్గుతుండగా... అంత సమయం పాటు వ్యాయామం చేసిన పురుషుల్లో అకాల మరణం ముప్పు 15 శాతం మాత్రమే తగ్గుతోందని అధ్యయనంలో పేర్కొన్నారు. నిత్యం వ్యాయామం చేసే మహిళల్లో గుండెపోటు, పక్షవాతం సమస్యలతో మరణించే ముప్పు 34



శాతం తగ్గుతుండగా, నిత్యం వ్యాయామం చేసే పురుషుల్లో ఇది కేవలం 14 శాతం మాత్రమేనని పరిశోధకులు వివరించారు.

మహిళలు వారానికి 140 నిమిషాల పాటు వ్యాయామం చేస్తే అకాల మరణాల నుంచి 18 శాతం ముప్పు తప్పించుకుంటుండగా, అదే స్థాయిలో ముప్పు తప్పించుకోవడానికి పురుషులు 300 నిమిషాల పాటు, అంతకంటే ఎక్కువ సమయం పాటు వ్యాయామం చేయాల్సి వస్తుందట. ఎక్సర్ సైజుల్లో రకాలు, వ్యాయామ వేగం, వ్యాయామ సమయం... ఇలా అన్ని విధాలుగా చూసినా మహిళలకే అత్యధిక లాభం కలుగుతున్న నేపథ్యంలో... మహిళలు ఏ కొంచెం తీరిక దొరికినా వాకింగ్ చేయడమో, ఇంట్లోనే ఉండి తోట పని చేసుకోవడమో చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. తక్కువ సమయంలోనే మహిళలు ఎక్కువ ప్రయోజనం పొందే వీలుండడంతో మహిళలు వ్యాయామానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెబుతున్నారు.



## మలైకా అరోరా ఏజ్‌లెస్ స్టైల్‌కి వయస్సు కేవలం ఒక సంఖ్య

# 20 ఏళ్లు.. ఇలా తమన్నాకే సాధ్యం

సినిమా ఇండస్ట్రీలో హీరోలు ఇరువై.. ముప్పై ఏళ్లు కొనసాగడం సర్వ సాధారణం. కానీ హీరోయిన్స్ మాత్రం అయిదు పదేళ్లు మాత్రమే ఉంటున్నారు. పదేళ్ల తర్వాత కూడా ఉన్నారు అంటే ఉన్నారు అన్నట్లే ఉంటారు. అంటే చాలా తక్కువ సినిమాలు చేయడం, ప్రాధాన్యత లేని పాత్రల్లో



కనిపించడం, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మారడం వంటివి మనం చూస్తూ ఉంటాం. కానీ అతి కొద్ది మంది మాత్రం 20 ఏళ్లు దాటినా హీరోయిన్‌గా బిజీగా ఉంటారు. బాలీవుడ్‌లో ఇలా కొందరు ఉన్నారు. కానీ సౌత్ ఇండియాలో మాత్రం ఇలా రెండు దశాబ్దాల పాటు బిజీగా ఉండటం, ఆ తర్వాత కూడా బిజీగా సినిమాలు చేయడం అనేది లేదు. కానీ రెండు దశాబ్దాల సినీ జర్నీ తర్వాత కూడా మిల్కీ బ్యూటీ తమన్నా బిజీగా ఉండటం ఆమెకు మాత్రమే సాధ్యం అన్నట్లుగా ఆమె ఫ్యాన్స్‌తో పాటు ప్రతి ఒక్కరూ అంటున్నారు.

**అల్లుడు శీను సినిమాలో తమన్నా ఐటెం సాంగ్**

తమన్నా ప్రస్తుతం నాలుగు అయిదు సినిమాలు చేస్తుంది. అవన్నీ హిందీ సినిమాలు కావడం విశేషం. మరో వైపు సౌత్‌లో తెలుగు, తమిళ్ భాషల్లో క్రమం తప్పకుండా సినిమాలు చేస్తూనే ఉంది. హీరోయిన్‌గానే కాకుండా ఐటెం సాంగ్స్‌లో చేయడం మనం చూస్తూ ఉన్నాం. సాధారణంగా హీరోయిన్స్ ఐటెం సాంగ్‌లు చేయడంను కొందరు తప్పుబడుతారు. కానీ మిల్కీ బ్యూటీ ఐటెం సాంగ్స్ చేయడం మొదలు పెట్టిన తర్వాత చాలా మంది హీరోయిన్స్ ఆ దిశగా అడుగులు వేశారు అనడంలో సందేహం లేదు. మొదటగా ఈమె తెలుగులో అల్లుడు శీను సినిమాలో ఐటెం సాంగ్ చేసింది. ఆ సినిమాలో సమంత హీరోయిన్ అయినప్పటికీ తమన్నా ఐటెం సాంగ్ చేయడం ద్వారా సినిమా వెయిట్ పెరిగింది, అంతే కాకుండా హీరోయిన్ స్థాయి క్రేజ్ దక్కింది. తమన్నా ఐటెం సాంగ్ వల్ల అల్లుడు శీను సినిమా స్థాయి మరింతగా పెరిగింది అనడంలో సందేహం లేదు.


**హ్యాపీడేస్ తో తమన్నా టాలీవుడ్‌లో బిజీ**

మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో 2005లో ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో శ్రీ మూవీతో మంచు మనోజ్‌తో కలిసి తన నటన ప్రస్థానం మొదలు పెట్టింది. హీరోయిన్‌గా మొదటి సినిమా ఆమెకు తీవ్రంగా నిరాశను మిగిల్చింది. మొదటి సినిమా ఫ్లాప్ కావడంతో తెలుగులో వెంటనే ఆఫర్ రాలేదు. తమిళ్ లో ఒకటి రెండు సినిమాలు చేసిన తర్వాత లక్కీగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో హ్యాపీ డేస్ సినిమాను చేసే అవకాశం దక్కించుకుంది. ఆ సినిమాలో చాలా మందిలో ఒక అమ్మాయిగా ఉన్నప్పటికీ తన నటనతో మెప్పించింది. అక్కడ నుంచి వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. టాలీవుడ్‌లో ఈ అమ్మడికి బిగ్గెస్ట్ టర్నింగ్ పాయింట్ అంటే కొంచెం ఇష్టం కొంచెం కష్టం. ఆ సినిమాలో నటనతో మంచి మార్కులు దక్కించుకుంది. కమర్షియల్‌గా 100% లవ్ సినిమా ఈమె స్థాయిని పెంచింది అనడంలో సందేహం లేదు.

**తమన్నా ఐటెం సాంగ్స్ సూపర్ హిట్**

ఇండస్ట్రీలో ఇరవై ఏళ్లుగా కొనసాగడం, ఇప్పటికీ వరుసగా సినిమాలు చేయడంకు కారణం ఖచ్చితంగా తమన్నా కష్టపడే తత్వం అనడంలో సందేహం లేదు. ఆమె హీరోలకు సమానంగా డాన్స్ చేయడం కోసం ప్రయత్నిస్తూ ఉంటుంది. ఆమె ఏం చేసినా కూడా చాలా బాగుంటుంది అనే అభిప్రాయంకు ప్రేక్షకులు వచ్చే విధంగా ఆమె కష్టపడింది. డాన్స్ విషయంలో టాలీవుడ్‌లో తమన్నాను బీట్ చేసే వారు లేరు అన్నట్లుగా ఆమె ఒక అభిప్రాయంను క్రియేట్ చేయడం వల్ల ఇప్పటికీ ఆమె అంటే ప్రేక్షకుల్లో అభిప్రాయం ఉంది. అంతే కాకుండా మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో వరుసగా ఐటెం సాంగ్స్ చేయడం, అవి అదృష్టం కొద్ది సూపర్ డూపర్ హిట్ కావడం, ఆ పాటల వల్ల సినిమాల స్థాయి పెరగడం వంటివి కూడా ఆమెకు ఇన్నాళ్లు ఇండస్ట్రీలో ఉండటానికి కారణం. తమన్నా మరో పదేళ్ల పాటు ఇండస్ట్రీలో బిజీగా ఉండాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## రాశి సింగ్ వర్షంలో తడిసింది



# ఆ ఒక్కటి తప్పా కియారా ఖాళీ!



భూల్ భూలయ్యా2 - తర్వాత కియారా అద్వాణీ సక్సెస్ కి దూరమైంది. ఆ తర్వాత నటించిన -జిగ్గుజియో - గోవింద్ నామ్ మేరా-గేమ్ ఛేంజర్-, రీసెంట్ రిలీజ్-వార్ 2- కూడా ఫ్లాప్ ఖాతాల్లోనే పడ్డాయి. టాలీవుడ్ నుంచి రిలీజ్ అయిన -గేమ్ ఛేంజర్- పై చాలా ఆశలు పెట్టుకుంది కానీ పనవ్వలేదు. హిట్ తో టాలీవుడ్ లో బిజీ అవ్వాలనుకుంది? కానీ వైఫల్యం మళ్లీ వెనక్కి నెట్టింది. కనీసం -వార్ 2- తోనైనా బ్యాలెన్స్ చేద్దామంటే? ఆ సినిమా కూడా తీవ్ర నిరాశనే మిగిల్చింది. మరి ఇప్పుడు కియారా చేతిలో ఎన్ని సినిమాలున్నాయి? అంటే ఒకే ఒక్క చిత్రం కనిపిస్తోంది.

**ఇంతకీ ఎవరు హీరోయిన్:**

అదే కన్నడ చిత్రం -టాక్సిక్-. యశ్ కథానాయకుడిగా తెరకెక్కుతోన్న సినిమా పాన్ ఇండియాలో రిలీజ్ కానుంది. అయితే ఈ సినిమాలో కియారా పాత్ర ఇంపార్టెన్స్ ఎంత? అన్నది ఆసక్తికరం. ఈ చిత్రంలో చాలా మంద తారాగణం ఉంది. నయనతార, తారా సుతారియా, హ్యూమా ఖురేషీ లాంటి అందమైన భామలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ నేపథ్యంలో యశ్ కి జోడీగా ఎవరు నటిస్తున్నారు? అన్నది ఆసక్తికరంగా మారింది. ఆ ఛాన్స్ నయన్ అందు కుందా? కియారాకి వచ్చిందా? వీరిద్దరు గాక మిగతా వాళ్లలో ఎవరైనా ఉన్నారా? అన్న లేకపోలేదు. మరోవైపు టాక్సికక్ పై ఏమంత గొప్పగా బజ్ లేదు.

**టాక్సిక్ పై బజ్ ఎక్కడ?**

ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు రోటీన్ గా ఉన్నాయి. మేకింగ్ పరంగానూ కొత్తగా అనిపించలేదనే విమర్శ వ్యక్తమవుతోంది. మరోవైపు ఇప్పటి వరకూ సంగం షూటింగ్ కూడా పూర్తవ్వలేదు. రిలీజ్ కు చాలా సమయం పడు తుంది? అన్నది నెగివిటీని తీసుకొస్తుంది. ఇలాంటి సన్నివేశం ఉన్న చిత్రంలో కియారా భాగమవ్వడం..బాలీవుడ్ లో కొత్త చిత్రాలు వేటికి కమిట్ అవ్వకపోవడంతో ఆందోళన కరంగా మారింది. అలాగే గత ఏడాది ఒక్క సినిమాతో కూడా ప్రేక్షకుల మధ్యలో లేదు.

**కొత్త సినిమాలెప్పుడు కియారా:**

మరి ఈ ఫేజ్ ని దాటి కియారా కొత్త అవకాశాలు ఎలా అందుకుంటుంది? అన్నది చూడాలి. ప్రస్తుతం కియారా టాక్సిక్ చిత్రీకరణతో పాటు, కుటుంబానికే పరిమితమైంది. తాజాగా బెంగుళూరులో కొత్త షెడ్యూల్ అక్టోబర్ నుంచి మొదలవుతుండటంతో హాజరు కానుంది. ఇది లాంగ్ షెడ్యూల్. ఇందులో యశ్-కియారాలపై కొన్ని కాంబినేషన్ సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. మరి ఈ సినిమా చిత్రీకరణ ముగిసే లోపు కియారా కొత్త ఛాన్సులేవైనా అందుకుంటా? అన్నది చూడాలి.